# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






కడప | సంపుటి:01 | సంచిక:109 | గురువారం | మార్చి 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana










# సిటీ ప్లానరా...మీ చిత్తము.. చిత్రాలే వేరయా...

-కాసులివ్వలేదని కన్నాలు వేయిస్తారు...
-మళ్ళీ సున్నాలు వేయిస్తారు..
-ఈ సత్యా అసత్యాలు సందులోనా..
-సంచి నింపితే అంతా సత్యమవుతుందా...
-అక్కడ సంచి నింపడం లో అలసత్వం వహించారా..
-నింపిన సంచి సరి తూగడం లేదని అసత్యం చేసారా..
-సంచుల కోసం కాకుండా సత్యం కోసమే పనిచేసారా...
-ఇన్ని అసత్యాలు చేసిన అడిగే వారు లేరా...
-ఈ అడ్డగోలు వ్యవహారం ఇక ఇంతేనా...
-ఇదేమి దుర్మార్గం రా అయ్యా...
-మీకు కావాల్సినది ఇస్తే ఓకే.. లేదంటే కూల్చివేతే...
-కూల్చివేత తప్పు కాదు ..మీ తప్పుడు విధానాలే కొంత నీచం..
-ఈ అక్రమ కట్టడాల కుట్రలకు కళ్లెం వేసేవారెవరు...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవశ్చవాన్నిమారదు లోకం మారదు కాలం" ఆనాడు ఎందుకు రాసారు బాబు ఈ పాట సినిమా కోసం ప్రేక్షకుల ఆదరణ కోసమే కదా అని సిరివెన్నెల సీతారమశాస్త్రు ని అనుకున్నారో లేదో కానీ నేడు కార్పొరేషన్ అధికారుల తీరు నిజంగా ఏమి వేసి కడిగిన ఈ అవినీతి పోదని ఎంత నిలదీస్తే అంత అవమానాలు ఎదురుకాక తప్పదని అగ్గితో కాదు గా ఇంకొక ప్రళయం వచ్చిన ఈ వ్యవస్థ ల తీరు ఇలాగే ఉంటుందనేది నిత్య సత్యం.

ఎందుకయ్యా మీకింత ఆవేశం అని ఒక నీతి లేని అధికారి ప్రశ్నించారు. ఆయన నీతి ఏమిటన్నది జగమెరిగిన సత్యం.ఈ అవినీతి దహన కాండకు ఆజ్యం పోసిన,పోస్తున్న మహానీయుడని చెప్పడానికి ఏ మాత్రం సందేహపడాల్సిన అవసరమే లేని పరిస్థితి.ఎందుకంటే ప్రశ్నించే ముందు తాము సరిదిద్ది సంతకాలు చేసిన ఫైళ్లు చూస్తే తెలిసి పోతుంది గా తప్పు చేశారో లేదో అని.మరి తప్పే చేయకుండా ఉంటే నాడు ఒక ప్లానింగ్ సెక్రటరిని ఒక టిపిఓ ని ఎందుకు బలి చేసి ఆ బీల్డింగ్ కన్నాలు వేయించి అదంతా అసత్యమో అని తిరిగి సత్యం అనుకుని శుభ్రంగా స్లాబ్ వేయించడం వెనుక ఉన్న సత్యా అసత్యాలేమిటీ

మిగతా 2లో



# మళ్లీ వచ్చేది మనమే..

-వైయస్సార్‌సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా ఉంటుంది
-వారికి ఎప్పుడు కూడా అండగా నిలబడుతుంది
-ప్రజల తరపున ఎప్పుడూ గొంతుకై వారికి అండగా ఉంటుంది
-వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే"వైయస్సార్‌సీపీ స్థాపించి 15 ఏళ్లు అవుతోంది. 14 ఏళ్ల వైయస్సార్‌సీపీ ప్రయాణంలో మొదటి రోజు నుంచి.. ఈ పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి.. ప్రజల కష్టాలను వైయస్సార్‌సీపీ తమ కష్టాలుగా భావించి, ప్రజల తరపున వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్ కింద ప్రతి అడుగులోనూ పోరాటం చేస్తూ వస్తోంది. ఈరోజు ప్రతిపక్షంలో మనం కూర్చోవడం కొత్త కాదు. ఈ 15 ఏళ్ల మన ప్రయాణంలో 10 ఏళ్లు మనం ప్రతిపక్షంలోనే ఉన్నాం. అధికార పక్షానికి ధీటైన సమాధానం ఇస్తూనే వస్తున్నాం.కళ్లు మూసి తెరిచే సరికే ఇప్పటికే దాదాపు సంవత్సరం అయిపోయింది.

మిగతా 2లో

# టీడీపీ ఆవిర్భావంతోనే మహిళా సాధికారత ప్రారంభం...
# మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి

-నిన్న-నేడు-రేపు ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
-ఏడాదిలో 1.75 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం
-33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే 75 మంది ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి వస్తారు
-మే నెలలో తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలున్నా రూ.15 వేల చొప్పున ఇస్తాం
-డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం
-శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'టీడీపీ, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం. మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళా సాధికారత ప్రారంభమైంది టీడీపీతోనే ప్రారంభమైంది. నిన్న, నేడు, రేపు ఎప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఆనాడు ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. నేను డ్వాక్రా స్థాపించి వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేశాం. ఏడాదిలో లక్షా 75 వేలమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం' అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మహిళలను దృష్టిలో పెట్టుకునే ప్రతి కార్యక్రమంమన జనాభాలో 50 శాతం మహిళలే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా, ప్రపంచమంతా నాగరికత వైపు పయనిస్తున్నా ఇంకా మహిళా పట్ల వివక్ష కొనుసాగుతుండటం బాధాకరం. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కానీ, ఏపీలోని ఎన్డీఏ కానీ ఆడబిడ్డల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి.

మిగతా 2లో

# గానం వెనుక గాయాలెన్నో...?



-గానం అద్భుతమంటూ...
-అదే నోరు గబ్బు మాటలంటుంది
-చిరు నవ్వు వెనుకు ఉన్న చిత్రాలెన్నో తెలుసా...
-అందమైన నవ్వు వచ్చిందంటే ఆనవ్వు వెనుక ఉన్న సమస్య లేమిటీ..
-తమ్ముడన్నయ్య చేస్తున్న తప్పుడు పనులేమిటీ..
-సంగీత టీచర్ ను సమస్యల్లోకి నెట్టిందెవరు...
-రెచ్చ గొట్టి రచ్చకీడ్చి పాట్లాట పెట్టిందెవరు...
-నేనున్నానంటూ నమ్మబలికిన నీతిలేని వాళ్లెవరు...
-కుట్రలకు నిలయంగా ఆ కొంపే కారణమ వుతుంటే...
-లేని రూపం, రూపాయి కోసం రంగులు మారుస్తుంటే...
-ప్రకృతి అక్క వంత పాడుతుంటే
-ఆదుకోవడానికే అక్క చెల్లి ... ఆదుకోవడానికి కాదు..
-వాడి బ్రతుకొక నటన ..నేడెందుకు ఈ సంఘటనలు...
-తన సంతోషం కోసం ఇతరుల సంతోషం దూరం చేస్తుంటే...
-అబ్బే ఆ కారా అంటూ కారుకూతలు కూస్తూ..
అదే కారు అనేక మార్లు మనింటికి రప్పించుకుని...
-పుండు పుట్టిన పాడు బుద్ది పోకపోయే...
-అయ్యో నాకేమి తెలియదంటూ మూగవేదన పడుతుంటే...
-ఆ మాయలు తెలియక మునిగిపోతున్న వారెందరో..
-ఓ గానమా నీకెందుకే ఈ గతి...

"ఆమె గానం వినిపించింది... కానీ, ఆమె బాధను వినలే కపోయాం!""పాటలు పాడితేనే నా బాధను మర్చిపోగ లను."నా గళం వినిపిస్తేనే నేను బతికున్నట్లుగా ఉంటుంది."ఇవి గాయని కల్పన గారు ఎన్నోసార్లు ఇంటర్వ్యూలలో చెప్పిన మాటలు.కానీ, ఈసారి ఆమె మౌనంగా నిద్రమాత్రలు మింగింది!ఈసారి ఆమె గళం కాదు, ఆమె మౌనం అందరికీ వినిపించింది!

మిగతా 2లో

ప్రజాభూమి

## వృద్ధురాలికి లిఫ్ట్ఇచ్చి పుస్తెలతాడు దొంగతనం

ప్రజా భూమి పలాస: పలాస మండలం కోసంగిపురం గ్రామానికి చెందిన దుంపల యశోద అనే వృద్ధురాలి భర్త కిడ్నీ వ్యాధితో పలాస కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇలా ఉండగా ఈ దినం 12. 3 2025 ఉదయం 6:30 గంటల సమయంలో నేను కోసంగిపురం లో ఉన్న ఇంటికి వెళ్లే బట్టలు తెచ్చుకోవడానికి గాను కిడ్నీ ఆసుపత్రి నుండి బయలుదేరి నడుచుకొని ఓల్డ్ ఎన్ హెచ్ వై రోడ్డు పెంట భద్ర వద్దకు వచ్చే సరికి ఆ సమయంలో కాశిబుగ్గ వైపు నుండి సుమారు 40-45 సంవత్సరాలు మధ్య వయస్సు ఉన్న ఒక మగ వ్యక్తి స్కూటీ పైన వస్తూ నన్ను ఎక్కడికి వెళ్తున్నావ్ అని అడిగాడు అంతట నేను కోసంగిపురం వైపు వెళ్తున్నాను అని చెప్పగా సదురు ఆసామి తన స్కూటీ ఎక్కమని చెప్పగా నేను ఎక్కినాను ఎలా వెళుతుండగా జిమ్ కాలనీ దగ్గర ఉన్న శివాలయం వద్దకు వచ్చేసరికి సదురు ఆసామీ కోసంగిపురం వైపుకు వెళ్లకుండా శివాలయం పక్కన ఉన్న మట్టి రోడ్డు



వైపుకు వెళుతుండగా ఇటువైపుకి ఎందుకు వెళ్తున్నావ్ అని అడగగా కొంత దూరం వెళ్లిన తర్వాత 6:45 గంటల సమయంలో స్కూటీని ఆపి మెడలో ఉన్న రెండు శతమానాలు తో పాటు బంగారు పుస్తెలతాడు మొదలగునవి తెంపుకొని కోసంగిపురం ఫ్లైఓవర్ వైపు మోటార్ సైకిల్ పై వెళ్ళిపోయాడు మెడలో తాడును లాగడం వలన మెడ పైన గాయాలయ్యాయి తర్వాత రోడ్డుపైకి వచ్చి అరుస్తుండగా అటువైపుగా వస్తున్న గ్రామానికి చెందిన చింతల మోహన్ రావు కి తెలియజేయగా ఆ విషయాన్ని ఇంటికి తెలియజేశాడు నా బంధువులు వచ్చారు తర్వాత మేమంతా కలిసి ఆ చుట్టు ప్రాంతాలను గాలించిన వెతికి కనిపించలేదు అతను హెల్మెట్ ధరించి ఉన్నాడు అయినా అతని నేను గుర్తు పట్టగల నని కాశిబుగ్గ పోలీసులు నుఆశ్రయించారు పోలీసులు కంప్లైంట్ తీసుకొని విచారణ మొదలుపెట్టారు.

# దానం వెనుక గాయాలెన్నో...?

మొదటిపేజీ తరువాయి

**ఈ వార్త విన్న వెంటనే మనందరం షాక్ అయ్యాం.ఎందుకు ఇలా చేసుకుంది?" ఆమెకేమైనా పెద్ద సమస్య ఉందా?""పాపం, ఎవరైనా తనను ఆదరించాల్సింది!"కానీ, ఇది ఒక్క కల్పన కథ కాదు.రోజు రోజుకూ వేలాదిమంది మన చుట్టూ నిశ్శబ్దంగా కరిగి పోతున్నారు!వారి మనస్సులో పోరాటం జరుగుతోంది... కానీ, మనం చూసేలా లేదు!చాలామంది మనుషులు బయటకు చిరునవ్వుతో కనిపిస్తూ లోపల నరకయా తన అనుభవిస్తూ ఉంటారు."నీకు అన్ని ఉన్నాయిగా... నీకెందుకు డిప్రెషన్?" అని అడిగే సమాజమే...తీవ్రమైన ఒత్తిడి, ఒంటరితనం ఏంటో అర్థం చేసుకోదు. "సహాయం కోరే ధైర్యం లేకపోతే, సహాయం చేసేవారైనా ముందుకు రావాలి!"ఆత్మహత్య అనేది ఒకరోజు తీసుకునే నిర్ణయం కాదు.ఎంతో కాలంగా నిండిపోతున్న భావోద్వేగ భారం ఒక్క క్షణంలో పేలిపోతుంది.**

**ఎవరైనా మన చుట్టూ మౌనంగా ఉంటే, వారిని వెంటనే గుర్తించాలి. ఎవరైనా బాధలో ఉంటే, వారికి "నువ్వు ఒంటరివి కావు" అనే నమ్మకం ఇవ్వండి. "ఇలా అనిపించడం సహజమే" అని చెప్పండి, "నీకు ఏమైంది?" అని కాకుండా, "నీకు తోడుగా నేనున్నాను" అని చెప్పగలగాలి. అవసరమైతే, ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, కుటుంబ మద్దతు, స్నేహితుల ఆత్మీయత ఇవ్వాలి.మన చుట్టూ ఉన్న వాళ్లు హఠాత్తుగా చాలా మౌనంగా ఉంటే.. ఎప్పుడూ సరదాగా ఉండే వాళ్లు ఒక్కసారిగా మారిపోతే..."ఎవరికీ నేను అవసరం లేదు" అనే మాట మాట్లాడితే...వెంటనే వారితో మాట్లాడాలి. తక్షణ మానసిక సహాయం అందించాలి.ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు... మనోబలం, అండదండలతో నిజమైన జీవితం తిరిగి పొందొచ్చని తెలియ పరచాలి. జీవితం అనేది ఒక క్షణిక భావోద్వేగానికి తలొగ్గడానికి చాలా విలువైనదని నచ్చజెప్పాలి. ఇదే అసలైన మానవత్వం.** కానీ అందుకు భిన్నంగా పెద్ద మనునుషుల ముసుగులో పాడు పనులు చేస్తూ ఆ పాడు పనులు కూడా ఓ ప్రణాళికతో ఓ పోరంబోకు ఇంటిలో కూర్చుని మరి కుట్రలు చేస్తుంటే కాస్తాయిన సిగ్గులేని వారు తాము కూడా అదే కదా నేడుఇలా రేపు ఇంకోలా ఎందుకు కాదు.. కాకూడదని ఇంగిత లేకుండా ఇస్తరేసి విందు పెట్టి వినోదం చూస్తుంటే విస్తుపో తుం ది ఈ లోకం . ఒక సంఘటన జరిగినప్పుడు చర్చ చేయడం ఆపై తమ అలవాటు,ఆనవాయితి ని కొనసాగించి సాటీ ఆడది అన్న ఆలోచన లేకుండా తన వికృతానందం కోసం వీధి కుక్క కంటే హీనంగా కారు కూతలు కుస్తూ కంఠం కోయకుండానే కాటికి పోయేలా కథ లు కథలు అల్లుతుంటే ఆ కంఠం ముగబోక ఉంటుందా అంటే ఆ కనక దుర్గమ్మ కరుణ వల్లే అని అనాలా లేక కర్మ ఇంకా తీరలేదా అని ఆవేదన చెందే పరిస్థితి దాపురించడం నిజంగా సిగ్గుచేటు. ఇదంతా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న కోట లో జరిగే కార్యక్రమమాల వల్లే అన్నది తెలిస్తే ఆ కార్యక్రమాల కోసం ఇంకెన్ని కొంపలు కూలుస్తారని కంఠం ముగబో తుంది. ఇంతకీ ఏమిటా కథ అంటే... అనగనగ ఒక ఊరు.ఆ ఊరు లో కొన్ని దశాబ్దాలుగా ఎంతో ఉన్నతమైన సాంప్రదాయ కార్యక్రమాలు,నాటకాలు కచేరిలు, సంగీత కార్యక్రమాలు జరుగుతూ ఏవో చిన్న చితక సంఘటలు ఉన్నా టీ కప్పులో తుఫాన్ లాగా సమసిపోయేవి. అప్పుడు అందరూ కూడా కళల పట్ల ఆసక్తిఉన్నవారు కలంటే ఎమిటో తెలిసిన వారు ఉండేవారు. కాలను గుణంగా అది తులసి వనం లో కలుపు మొక్కలవలె చేరి చివరికి గంజాయి వనం లాగా తయారు అయ్యి తన్నుకు చచ్చి స్థాయికి చేరింది.గతంలో కూడా సంగీత పోటీలలో పాటలతో తన్నుకు చచ్చేవారు. కానీ ఇక్కడ పాడు పనుల కోసం పవిత్రమైన వేదిక ను కూడా వాడుకుని పోట్లాటలు పెట్టి పుస్తులు తెంపే విదంగా తయారు పరువు తక్కువగా అయ్యే విదంగా పలువురిని బజారు పాలు చేయడమే పనిగా పట్టుకు న్నారు కొందరు. ఈ గంజాయు వనం లోకి ఒక మాయగాడు రావడం వాడికి ఒక సూర్ప నక్క కంటే అతి భయంకరమైన ఒక బడ్డి కొట్టు బుల్లెమ్మ తోడు కావడం జరిగింది. అయితే కేవలం నాటి సూర్ప నక్క శ్రీరాముడు అంద చందాల మీద మోజుతో మాత్రమే సీతమ్మ ను చూసి ఓర్వలేక అలా చేసింది.కానీ ఇక్కడ సూర్ప నక్క చెలి గా ఉంటూ ఇంకొక చెలిని కూడా సెట్ చేసి చుక్క ఇస్తూ చివరికి కాటికి పోతే ఈ చెలే అన్ని విషయాలు బైట పెట్టి బడ్డి కొట్టు బుద్ధులు మొదలు పెట్టింది.అయ్యో అలానా అంటూ అమాయక నటనతో అందరి కొంపలలో కార్చిచ్చు పెట్టడం మొదలు పెట్టింది. ఇంకే ముంది ఆ కార్చిచ్చు రెండు కొంపలు కూలి పోయే స్థాయికి రాగానే చెలి కాడి అన్న య్య అక్కడ అడుక్కుంటే అర్ధ రూపాయి రాదని ఇక్కడకు వచ్చి అక్క చెల్లి అంటూ ప్రకృతి అక్కలను తయారు చేసుకుని వారి పరువు పోయేలా చేసాడు. పాపం వీడి బ్రతుకు నటన అని తెలియక తమ్ముడన్నయ్య అంటూ వాడికి డబ్బులు తగలేసి మరి తలమీదికి సమస్యలు తెచ్చుకున్నారు ఈ అక్క చెల్లెమ్మలు.అయితే నేనున్నాను అక్క చెల్లి బావ ఉన్నాడంటూ ఉసిగొలిపి అయ్యో ఇంకా ఆలస్యం ఎందుకని బడ్డి కొట్టు అని చివరికి ఈ అక్క చెల్లెమ్మలను అభాసుపాలు చేసి తమ్ముడి చెలి తమ్ముడన్నయ్య తప్పించు కుని అది చెయ్ ఇది చెయ్ అని తిక్క పిచ్చి పట్టిన కుక్క లాగా పరాయి రాష్ట్రం నుంచి ఫోనులో పోసుపోని మాటలు చెబుతూ ఓ పది రూపాయలు ఇవ్వవా ప్లీజ్ అంటూ పళ్లెంపట్టుకుని అడుక్కుంటూ ఇంకొక కొంపకు నిప్పు పెట్టారు ఈ తప్పుడు వెధవ. పాపం పొట్టకూటి కోసం ఓ పాఠశాల లో పిల్లలకు సరిగమలు నేర్పుతూ ఏదయినా అవకాశం ఉంటే చక్కగా పాడుకుంటూ ఉండే ఒక పచ్చని కుటుంబం పై కన్నేసి కానీ మాటలు చెబితే ఆ సంగీత టీచర్ ఇంగితం మరిచి కారుకూతలు కూసే విదంగా చేసి కష్టాల్లో కి నెట్టేసారు. చివరికి తత్వం భోదపడి భోరున విలపిస్తుంది పాపం ఆ పిచ్చి తల్లి.దానితో సరిపెట్టక లేని ఇవ్వని రుణం ఇచ్చినట్లు రోడ్డెక్కమని చెప్పి అన్ని రోడ్లు తిప్పారు. ఆయాసం వచ్చి ఇదేమిరా అని ఆడిగితే అడ్రస్ లేక పోయే.అయ్యో ఎంత పని జరిగిందని బజారులో దిగులు చెందుతూ బాధ పడుతుంటే బడ్డికొట్టు బుల్లెమ్మ బురదలో దొర్లే ...లాగా బురిడీ మాటలు చెప్పి బ్రతుకు సాగిస్తుంది. వీటన్నింటికి ప్రకృతి ఇచ్చిన భావ ఆ బావకు తోడు గా బామ్మర్ది కలిసి తల్లి జన్మను కూడా కించ పరిచేలా చేస్తూ తల్లుల మానాలతో చెలగాటం ఆడుతూ సెల్ ఫోన్ చిత్రాలు చూపించుకుంటు ఉంటే వీరికి తోడు కారు ఒకటి తోడు అయి తల్లుల జీవితాలను తలకిందులు చేస్తున్నారు. ఈ క్రమంలో బడ్డి కొట్టు కొంపే ప్రధాన కేంద్రం కావడం కోట గది కి తెలుసునో లేదో కానీ ఈ కోట గది ఆ బడ్డి కొట్టు కొంప కలిసి ఎన్నో కొంపలు కులుస్తుంటే కనక దుర్గమ్మ కంట కన్నీరు కారుతుందేమో అన్న భయం కలుగుతుంది. ఇన్ని చేస్తూ ఓ కారు చిత్రాలు మూడోకంటికి తెలియకుండా పంపి కారుకూతలు కూసిందో అదే కారుతో షికారు చేస్తుంటే ఇదేమి కలికాలపు మాయలు రా అని చెవులు కోరుకుంటున్నారు. ఇన్ని రకాల చిత్ర విచిత్ర సంఘటనలను ఛాలెంజ్ గా చేసి అన్నము పెట్టి ఆదరించి న ఇంటినే అభాసు పాలు చేసి అష్ట కష్టాలు పెట్టాడానికి ఆజ్యం పోసి సినిమా లో అరవింద స్వామి లాగా అయ్యో పుండు పుట్టిందని అమాయకంగా నటిస్తుంటే ఆ కుటుంబాల అరణ్యరోదన అంత చులకనగా పోతుందా అని ఆలోచన చేస్తుంది అక్కడి సమాజం. స్నేహితడని నమ్మి ఇంటికి పిలిస్తే మోసం చేసి ఆ చిత్రాలు సెల్ ఫోన్ లో పెట్టుకుని చూపిస్తూ సరదా బడుతుంటే సమాజం సిగ్గుతో చచ్చి పోతుంది.అయిన అక్కడి సమాజం ఇలాంటి సన్నాసి పనులకు సై అంటూ పచ్చని సంసారాల్లో చిచ్చులు పెడుతూ చిల్లర బ్రతుకు బ్రతుకుతున్నారు. ఇలాంటి వాస్తవాలు బైటికి వస్తుంటే ముసుగేసి కొట్టాలని ముష్టి మాటలు మాట్లాడుతూ మరింత మంది కొంపలు కూల్చుతున్నారు కక్కర్తి వెదవలు. ఇవన్ని చూసి ఆ కోట కూలి పోతే కానీ ఇంకొన్ని కొంపలైనా హాయిగా ఉంటాయని కోరుకుం టున్నారు కొందరు. ఇది బడ్డి కొట్టు గానం వెనుక ఉన్న కథలో కొంత భాగం...సశేషం

# సిటీ ప్లానరా...మీ చిత్తము.. చిత్రాలే వేరయా...

మొదటిపేజీ తరువాయి

కింది స్థాయి అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి సమస్యల్లోకి నెట్టడం వెనుక ఉన్న అంతర్యమేమిటన్నది అందరికి తెలియక పోయిన అంతరాత్మ కు తెలుస్తుంది గా ఓ నీతిలేని అధికారులారా అని అనవచ్చు అందుకు సంస్కారం అడ్డువస్తుంది.

పోనీ అదంతా ఏదో సత్యమొ ఆసత్యమో గతం గతః అంటే అదే దారిలో ఆనాడు అర్ధ రూపాయి జీతం కూడా ఇవ్వకూడదని ఆర్డర్ ఉన్నా ఎల్ పీసీ లేకుండా ఉద్యోగం లో బదిలీపై వచ్చిన ఆనాటి టిపిఓ చేసిన తప్పు లకు ఇచ్చిన అనుమతులు అండగా ఉండి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న విషయాలు తెలియని నిద్రాణ వ్యవస్థలో ఉన్నారా ఈ పట్టణ ప్రణాలిక విభాగం అంటే అందుకు సమాధానం దొరకని పరిస్థితి.

అయినా ఆ టిపిఓ చేసిన తప్పుడు పనులు తెలియని అయోమయం లో ఉన్నారు అనుకుంటే ఇప్పుడు కూడా అవే తప్పులు జరుగుతుంటే ఆనాటి ఈ నాటి తప్పులపై తప్పేట కొడుతుంటే నిర్మాణాలు కూల్చారు.ఇలా అక్రమ నిర్మాణాలు కూల్చడం నిజంగా శభాష్ అని మెచ్చుకోవాల్సిందే.కానీ అదే విధముగా అన్ని అక్రమ కట్టడాలు కూల్చడం కాక పోయిన కనీసం కార్పొరేషన్ కు కొంత మెరైన పన్నులు చెల్లించే టట్లు చేస్తే ఆ కార్పొరేషన్ ప్రజల సొమ్ము జీతాలు గా తీసుకున్నందుకు కృతజ్ఞత చూపినట్లు ఉంటది గా అన్న ప్రశ్న ఉత్పన్న మవుతోంది.

ఇక వీరికి అండగా ఉంటున్నా మంటున్న ఆయా కార్పొరేటర్ లు కూడా మరింత కక్కుర్తి పడి కోట్లు సంపాదనకి కట్టడాలు కట్టించేది వారే ఆ కట్టడం కట్టే వారు వీరి కనుసన్నల్లో లేక పోతే కంప్లైంట్ ఇప్పించి కూల్చివేస్తారని కథలు చెప్పడం ఆపై కమిషన్ ఇస్తే కట్టడం కట్టుకోవడానికి అండగా ఉండేది వారే. కానీ ఈ కథలో అనుమతులు ఇచ్చే అధికారే ఆద్యుడు అవుతారు తప్ప అవసరం కోసం అసత్యపు మాటలు అబద్దాలు చెప్పి పబ్బం గడుపుకునే ఏ ఒక్కరూ కూడా అడ్రస్ ఉండరన్నది ఈ అధికారులకు తెలియదా అంటే అన్ని తెలుసు అయినా అనువణునా అవినీతి సొమ్ము కోసం ఆశ పడే అన్యాయపు పనులకు అలవాట్లకు పడిన వారు కావడంతోనే అంతా సమస్య. ఇలాంటి ఆధికార రాజకీయ వ్యవస్థను చూసి అమ్మో మాకొద్దు ఈ ప్రభుత్వం అని కూటమికి జై కోడితే అక్కడ కూడా వైసీపీ కార్పొరేటర్ ల కుట్రలే అధికమవుతున్నాయి. వీరితో అంటకాగుతున్న అధికార వ్యవస్థను కూటమి ప్రభుత్వం కొనసాగింపు చేయడం తోనే కూటమి ప్రభుత్వం కు కూడా కొంత చెడ్డ పేరు వస్తుందనే వాదన వినిపిస్తోంది.

ఇక్కడ 53 వ డివిజన్ విజయవాడ వన్ టౌన్ చేపల మార్కెట్ సందులో భారీ అక్రమ నిర్మాణం చేపట్టారు. అర్ధరాత్రి గుర్తు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణం చేపట్టారు. గతంలో అక్రమ నిర్మాణం పై వార్తలు వచ్చినప్పటికీ, అక్రమ నిర్మాణాన్ని గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మాణాన్ని కూల్చివేశారు తదనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూలు ముట్టగానే అక్రమ నిర్మాణం సక్రమ అయిపోయి ఉంది ఎందుకంటే సిటీ ప్లానర్ కి భారీగా ముడుపులందాయని ప్రచారం జరుగుతుంది.మరి ఇలంటి అధికార వ్యవస్థ ఉంటే కార్పొరేషన్ కు గండి పడక కట్టల కట్టల ఆదాయం ఎక్కడ నుంచి వస్తుందో వారికే తెలియాలి

# మళ్లీ వచ్చేది మనమే..

మొదటిపేజీ తరువాయి

మరో మూడు, నాలుగు సంవత్సరాల్లో మళ్లీ ఈసారి వచ్చేది వైయస్సార్‌సీపీనే. ఈరోజు వైయస్సార్‌సీపీకి చెందిన ప్రతి కార్యకర్త కూడా గ్రామంలోని ఏ ఇంటికైనా ధైర్యంగా వెళ్లగలడు. ఏ పేద ఇంటికైనా వైయస్సార్‌సీపీ కార్యకర్త సగర్వంగా, కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే అవకాశం ఉంది. ఆ కార్యకర్తను చూసినప్పుడు ఆ ఇంటిలోని ప్రతి అక్క , ప్రతి చెల్లి, ప్రతి సోదరుడు, ప్రతి అవ్వ, తాత, ప్రతి రైతు చక్కని చిరునవ్వుతో వైయస్సార్‌సీపీ కార్యకర్తను పలకరిస్తారు. ఎందుకంటే వైయస్సార్‌సీపీ ఎప్పుడైనా కూడా చెప్పిందంటే చేస్తుందన్న నమ్మకం ఈరోజు ప్రతి ఇంట్లో కూడా ఉంది కాబట్టి.పిల్లల సమస్యలు.

'యువతపోరు': ఈరోజు అటువంటి పరిస్థితుల మధ్య, యాదృచ్ఛికంగా విద్యాదీవెన, వసతిదీవెనకు సంబంధించి, పిల్లలకు జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి నిరసన కార్యక్రమం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఈ 10 నెలల కాలంలో, ఎన్నికల వేళ వాళ్లు చెప్పిన సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ గాలికెగిరిపోయాయి. వ్యవస్థలన్నీ కూడా చదువులు కానీ, వైద్యం కానీ, గవర్నెన్స్ కానీ, వ్యవసాయం కానీ.. ఏది చూసినా కూడా వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. అదే పరిస్థితి కనిపిస్తోంది.

ఈరోజు పిల్లలకు సంబంధించి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబం ధించి, ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.700 కోట్ల చొప్పున, విద్యాదీవెన కింద ఏడాదికి నాలుగు క్వార్టర్లకు రూ.2800 కోట్లు కేటాయించాలి. వసతి దీవెన కింద ప్రతి ఏడాది ఏప్రిల్‌లో రూ.1100 కోట్లు కేటాయించాలి. అంటే గత ఏడాది ఈ రెండింటికి సంబంధించి పిల్లల చదువుల కోసం మొత్తం రూ.3900 కోట్లు కేటాయించాల్సిన పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం చేసింది ఏమిటంటే కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్న పరిస్థితి. అంటే రూ.3200 కోట్లు బకాయిలు పెండింగ్‌లో పెట్టారు. అదే విధంగా ఈ ఏడాది 2025–26కు సంబంధించి చూస్తే, విద్యాదీవెన కింద రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు. మొత్తం మరో రూ.3900 కోట్లు. అంటే ఈ మొత్తం, గత ఏడాది పెట్టిన బకాయి రూ.3200 కోట్లు. అన్నీ కలిపి మొత్తం దాదాపు రూ.7100 కోట్లు కేటాయించి, పిల్లలను ఆదుకోవాల్సింది పోయి, కేవలం రూ.2600 కోట్లు మాత్రమే నామమాత్రంగా కేటాయించి, పిల్లల చదువులతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే కార్యక్రమం పిల్లలు, వారి తల్లిదండ్రులతో కలిసి చేసే కార్యక్రమం కూడా, యాదృ చ్ఛికంగా ఈరోజు జరుగుతోందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

పార్టీ నిరంతరం ప్రజలతోనే...:వైయస్సార్‌సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా ఉంటుంది. వారికి ఎప్పుడు కూడా అండగా నిలబడుతుంది. ప్రజల తరపున ఎప్పుడూ గొంతుకై, వారికి అండగా ఉంటుందని మరోసారి తెలియజేస్తూ.. ఈరోజు నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి, మీ అందరికి కూడా చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అదే విధంగా పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నానంటూ వైయస్ జగన్ క్లుప్తంగా ప్రసంగించారు. మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఇంకా పలువురు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, అనుబ«ంధ విభాగాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..మహిళా సాధికారతతోనే ఏదైనా సాధ్యమవుతుంది. ఎన్టీఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. ఏ కార్యక్రమం ప్రారంభించినా అందులో ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకునేవాళ్లం. మగవారితో సమానంగా మహిళలకు హక్కులు కల్పించడంతో పాటు, ఆర్థికంగా, సామాజికంగా వారిని పైకి తీసుకువచ్చినప్పుడే మన వ్యవస్థ బాగుపడుతుంది. చిన్నప్పుడు తల్లిదండ్రులు, పెళ్లయ్యాక భర్త, వృద్ధాప్యంలో పిల్లలపై మహిళలు ఆధార పడతారు. నేటికీ మహిళపై ఇంకా చిన్నచూపు ఉంది. ఆస్తి కోసం తల్లీ,చెల్లిని గెంటిన వారా మాపై విమర్శలా?1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. 2005లో కేంద్రం దీన్ని చట్టం చేసింది. అయితే మన రాష్ట్రంలో తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ సభలో ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని తల్లినీ, చెల్లినీ గెంటేసిన వారి వల్ల రాష్ట్రానికి, ముఖ్యంగా మహిళలకు ఒనగూరేదేమీ లేదు. ఆస్తి ఇవ్వనని కోర్టుకు పోయిన వ్యక్తికి మహిళలపై మాట్లాడే హక్కు ఎక్కడిది? రాజకీయాల్లో మనం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. మనం ఆదర్శం గా ఉండి ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలి. అమరావతి ఇవాళ బతికిందంటే మహిళలు చూపిన చొరవే కారణం. 29 వేలమంది రైతులు 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చారు. ప్రపంచంలో ఇంత భూమి ఎక్కడా ఇవ్వలేదు. కానీ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. ఇదే అసెంబ్లీలో భూమి ఇచ్చిన రైతులను అవహేళన చేశారు. ఐదేళ్లూ అమరావతి మహిళలు వీర వనితల్లా పోరాడారు. వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరేసి పైశాచిక ఆనందం పొందారు. వీళ్లు మనుషులు కాదు. న్యాయస్థానం టూ దేవస్థానం పేరుతో తిరుపతి వరకూ కార్యక్రమం నిర్వహిస్తే కనీసం వారికి భోజనానికి దొరక్కుండా ఇబ్బందులు సృష్టించారు. రోడ్డు పైనే తినాల్సిన పరిస్థితి కల్పించారు.మహిళలను అన్ని విధాలా ప్రోత్సహించాంమహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు 1983లో ఎన్టీఆర్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీకు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మికు హైస్కూల్, మండలానికో జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్ కో ఇంజనీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేశాం. 1995లో నేను సీఎం అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజ ర్వే షన్లు పెట్టాలని నిర్ణయించాను. ఆ నిర్ణయాన్ని చాలామంది విమర్శిం చారు. నాడు నేను తీసుకున్న రిజర్వేషన్ల నిర్ణయంతో ఆడబిడ్డలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. వరకట్నం సమస్యలు లేవు. నేడు ఆడపిల్లలకే ఎదురు కట్నాలు ఇస్తున్నారు. 1996లో గ్రూప్ వన్ కు సెలక్టయిన సూర్యకుమారి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చాను.' అని గుర్తు చేశారు. 75 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి వస్తారుమహిళలను చదువుల దిశగా ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకు న్నాం. 8, 9, 10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశాం. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవిం చాం. నేడు దేశ రాష్ట్రపతి, ఆర్థికమంత్రి మహిళలే. మన ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారు. 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల దళిత యువతిని ఎమ్మెల్సీ చేశాం. ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను నేను 33 శాతానికి చేర్చాను. ఇటీవల మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించింది. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారు. మహిళలు సమర్థవంతంగా పని చేస్తారు అమెరికా లాంటి దేశాల్లో కూడా నేటికీ మహిళలకు సమానత్వం లేదు. ఉమ్మడి ఏపీలో కండెక్టర్లుగా మహిళలను నియమిం చాం. వాళ్లు సమర్థవంతంగా పనిచేస్తున్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు మహిళల పేరుమీదనే ఇచ్చాను. కట్టెల పొయ్యిపై నా తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చాను. దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించాం. స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశాం. తల్లిబిడ్డా ఎక్స్ ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించాం. మహిళల ఆరోగ్యం, భద్రత కోసం అనేక కార్యక్రమాలు తెచ్చాం. తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం . ఆడవారికి పెత్తనం ఇస్తున్నారని నాపై విమర్శలు చేశారుడ్వాక్రా సంఘాల స్థాపనతో మహిళల జీవితాల్లో వెలుగులు తెచ్చాం. 8 నుంచి 10 మంది సంఘంగా ఏర్పడి రూపాయి వారు పొదుపు చేస్తే నేను రూపాయి ఇచ్చేవాణ్ణి. ఆడవారికి పెత్తనం ఇస్తున్నానంటూ నన్ను చాలామంది విమర్శించారు. ఈ 30 ఏళ్లలో డ్వాక్రా, మెప్మా సభ్యులు లేని ఇల్లు లేదు. రాజకీయ నేతలు, అధికారులంతా వారిపైనే ఆధారపడుతున్నారు. డ్వాక్రా తెచ్చినందుకు గర్వపడుతున్నాను. ప్రకృతి వ్యవసాయంలో మహిళలు ముందున్నారు. డ్వాక్రా మహిళలపై ఉన్న నమ్మకంతోనే 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. 2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశాం. ఈ 9 నెలల్లో మహిళకు ఆర్థిక చేయూత అందించాంఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశాం. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చాం. బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు అలాగే మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చాం. 44 ,144 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ. 238 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళా వీధి వ్యాపారులకు రూ. 235 కోట్లు అందించాం. డిజిటల్ మార్కెట్ లో 9241 మందికి శిక్షణ ఇచ్చాం. నెల్లూరు జిల్లాలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ కింద రూ.9 లక్షలు ఖర్చు చేశాం. విశాఖ, విజయవాడ, మంగళగిరి, ఒంగోలు, పిఠాపురం, కుప్పం, శ్రీకాకుళంలోనూ త్వరలో ప్రారంభిస్తున్నాం. రాష్ట్రంలోని 10 పట్టణాల్లో టిడ్కో లైవ్ లీ హుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ. లక్ష కంటే ఎక్కువ ఆదాయం ఉండే లక్ పత్ దీదీ కార్యక్రమంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో 10 లక్షలమంది మహిళలు పట్టణ ప్రాంతాల్లో 20 లక్షల మంది మహిళలు లక్షాధికారులుగా ఉన్నారు. కోటీ 16 లక్షల డ్వాక్రా సభ్యుల్లో 30 లక్షల మంది లక్ పత్ దీదీ కింద ఉన్నారంటే గర్వంగా ఉంది. రాష్ట్రంలో 2 కోట్ల 50 లక్షల మంది మహిళలు ఉండగా వారిలో కోటీ 16 లక్షలమంది డ్వాక్రా సంఘాల్లో ఉన్నారు. 2 లక్షల 74 వేల 680 మెప్మా సంఘాలు ఉండగా వాటిలో 28 లక్షల 10 వేల 708 మంది సభ్యులుగా ఉన్నారు. వారంతా రూ. 13 వేల 860 కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా సాయం పొందారు. వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం టార్గెట్ గా పెట్టుకున్నాం. సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారు. వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారు. వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నాం. రెండూ కలిపి చూస్తే 11 లక్షల 23 వేల 177 సంఘల్లోని కోటీ 16 లక్షల 41 వేలమంది సభ్యులకు...రూ. 65 వేల కోట్ల రుణాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నాం. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశాం. 4,500మంది అందులో నివాసం ఉంటున్నారు. పబ్లిక్ ప్లేస్ లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశాం. 5 లక్షల 544 మందికి బాలసంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూర్చు తున్నాం. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నాం. పింఛన్లలోనూ మహిళలే అధికం63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా అందులో 50 శాతంపైగా మహిళలే. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారు. ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నాం. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నాం. గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదు. ఒకప్పుడు భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేదికాదు. ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టాం. వీరికి నెలకు రూ. 72 కోట్లు వ్యయం చేస్తున్నాం. భర్త చనిపోయిన నెలలోనే పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే. 15 లక్షల 82 వేల 389 మంది వితంతువులకు రూ. 685 కోట్లు ఆర్థిక సాయం చేస్తున్నాం. 10 లక్షలమంది మహిళలకు ఉపయోగపడేలా..రూ. 4,400 కోట్ల రుణాలు, సబ్సిడీలు ఇచ్చాం. ఒకే రోజున 3 లక్షల 80 వేల లావాదేవీలు, రూ. 5 కోట్ల విలువైన ఉత్పత్తులు, 35,220 డ్వాక్రా ఉత్పత్తులను ఆన్ లైన్ లో మార్కెట్ చేశాం. ప్రభుత్వం ఇచ్చే చేయూతను అందిపుచ్చుకుని డ్వాక్రా సభ్యులు ముందుకెళ్లాలి సీఎం చంద్రబాబు అన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# అత్యంత కచ్చితత్వంతో రీసర్వే పనులు

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ యజమానుల సమక్షంలో అత్యంత పార దర్శకంగా, జవాబుదారీతనంతో రీసర్వే పనులు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్ల మండలం, గండేపల్లిలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామం పరిధిలో సర్వే పురోగతిని రికార్డుల ఆధారంగా పరిశీలించారు. రీసర్వేలో కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని.. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. రీసర్వే బృందాలు షెడ్యూల్ ప్రకారం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ, ప్రజలకు అవగాహన కల్పించే విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ (ఎఫ్‌పీవోఎల్ఆర్), తప్పనిసరి పర్యవేక్షణ, తహసీల్దార్ చెక్‌లిస్ట్‌తో పాటు వివిధ రకాల చెక్‌లిస్టులు, రీసర్వే పబ్లిసిటీ, గ్రామసభ నిర్వహణ, రోజువారీ పర్యవేక్షణ ప్రొఫార్మా తదితరాల వివరాలు అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను భూ వివాద రహితంగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న రీసర్వే పనులపై క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, భూ రికార్డులు) టి.త్రివిక్రమరావు, కంచికచర్ల ఎమ్మార్వో మానస, గ్రామ సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

# దేవాదాయశాఖ మంత్రిని కలిసిన భోగినేపల్లి గ్రామస్థులు

**–అసంపూర్తిగా ఉన్న శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి**

**–ఎమ్మెల్యే సునీతతో పాటు మంత్రిని కలిసిన గ్రామస్థులు**

**–కచ్చితంగా ఆలయం పూర్తయ్యేలా చూస్తామని మంత్రి హామీ**



ప్రజాభూమి,రాప్తాడు : రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామస్థులు దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని గురువారం శాసనసభలో కలిశారు. గ్రామంలో నిధులు లేక ఆగిపోయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలసి శాసనసభలో మంత్రిని కలిశారు. గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి కోటి 60లక్షలతో అంచనాలు వేశారన్నారు. ఇందులో గ్రామస్థులు 20శాతం, ప్రభుత్వం నుంచి సీజీఎఫ్ నిధులు 80శాతం చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. అయితే గ్రామస్థులు 20లక్షల రూపాయలు ఇవ్వగా.. సీజీఎఫ్ నుంచి 50లక్షలు మాత్రమే వచ్చిందన్నారు. దీంతో ఆలయం అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ఆలయం మొత్తం పూర్తి కావాలంటే మరో కోటి రూపాయల వరకు అవసరం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆలయం పూర్తయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అయితే సీజీఎఫ్ నిధులు ఒక్కసారి వచ్చిన తర్వాత మళ్లీ ఇవ్వడానికి వీలు ఉండదని.. అందుకే మరో రూపంలో నిధులు ఆలయానికి వచ్చేలా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వద్దకు సమస్యను తీసుకెళ్లేలా చేసినందుకు ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉజ్జినప్ప , గ్రామస్తులు ప్రసాద్ ,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యువత పోరుకు పుట్టపర్తి తరలిన వైకాపా నేతలు



ప్రజాభూమి,లేపాక్షి: లేపాక్షి మండల వైకాపా శ్రేణులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నా రా య ణ స్వా మి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాల కాలం పాటు అన్ని వర్గాల ప్రజల బిడ్డలకు చదువు కోసం విద్యా దీవెన,వసతి దీవెన వంటి పథకాలను అందజేయడం జరిగిందన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి దాదాపు తొమ్మిది నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకు రావాల్సిన విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. ప్రజలను ఎన్డీఏ ప్రభుత్వం మభ్య పెట్టే కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం యువత పోరు కార్యక్రమానికి పుట్టపర్తి తరలి వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, వసుంధర,వైకాపా నాయకులు లీలావతి, లేపాక్షి నారాయణస్వామి, తిప్పన్న,గంగప్ప, ప్రభాకర్,నాగరాజు, శంకర ప్ప లతోపాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు బయలుదేరి వెళ్లారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## -మెప్మా ఉత్పత్తులపై విస్తృత అవగాహన కల్పించాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్ స్వయం సహాయక సంఘాల లోని మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు 14వ వార్డు సూగూరు కమ్యూనిటీ హాల్ లో మహిళలు తయారుచేసిన ఉత్పత్తుల ను వావ్ జెని యాప్ ద్వారా కొనుగోలు చేసిన ఉత్పత్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. మహిళా సంఘాలు రాష్ట్రం లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూ వారి యొక్క ఉనికి ప్రపంచ స్థాయికి తీసుకొని పోవడం లో మంచి పాత్ర పోషించి ఆంధ్రప్రదేశ్ మెప్మా ని గిన్నీస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు లో పేరు నమోదు చేసుకొని ప్రపంచానికి మహిళల శక్తిని చూపించారు. కూటమి ప్రభుత్వం మహిళలను అన్ని విధాలా ఆదుకునేందుకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలను మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించి సకాలంలో బ్యాంకులకు వాపస్ చెల్లించడం వల్ల తిరిగి మరింత అధిక మొత్తంలో రుణాలను పొందవచ్చని తెలిపారు. మహిళలు తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు సమాజాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు హనుమంతు, మోదా శివ, అన్వర్ డి.యం.సి. ఎల్.గంగులయ్య, సి.ఓ. లు తోసిఫ్, నాగేశ్వరి, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగరత్న, డి.ఆర్.పి. సాయి హరి, డి.ఈ.ఓ. ఇబ్రహీం ఖాన్, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ విజయలక్ష్మి, పట్టణ సమాఖ్య లీడర్లు సరస్వతి, నలినాక్షి, సుజాత మరియు పట్టణ సమాఖ్య ఆర్.పి.లు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటి ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వండి

**- ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలూ నిర్వహించాలి**

**- ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య అనేది ఉండకూడదని.. రక్షిత తాగునీటి పథకాల ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా విస్తృతంగా పర్యటించారు. తొలుత నందిగామ మండలం, అంబారుపేట గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకును పరిశీలించారు. ట్యాంకులను ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ప్రశ్నించారు. ప్రజారోగ్య భద్రతతో ముడిపడియున్నందున తప్పనిసరిగా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలోని బోరును పరిశీలించి, నీటిని తాగి పరిశీలించారు. అనంతరం మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను పరిశీలించారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరుబావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులు ఇంకా ఏవైనా పెండింగ్ ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలూ నిర్వహించాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**అనాసాగరం రైతుల సమస్యను పరిష్కరించండి:**

నందిగామ పురపాలక సంఘం శివారు అనాసాగరం గ్రామ రైతులు.. కలెక్టర్‌ను కలిసి వరి పంటకు సాగునీటి విడుదలకు విజ్ఞప్తి చేశారు. నవాబుపేట చెరువు కింద తమ గ్రామానికి చెందిన సుమారు 150 ఎకరాల్లో వరి పంట వేశామని, ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉండగా చెరువు నుండి నీళ్లు వదలడం లేదని తెలిపారు. కాకుల పొన్నవరం నుంచి శనగపాడు సప్లయ్ ఛానల్ ద్వారా సరఫరా నిలిచిపోవడం, మునేరులో చుక్కనీరు లేకపోవడం తదితరాల వల్ల మరో 400 ఎకరాలకు నీటి సమస్య ఏర్పడిందని వివరించారు. స్పందించిన కలెక్టర్.. ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి అనాసాగరం గ్రామ రైతుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ లక్ష్మీశ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ విద్యాసాగర్, నందిగామ తహసీల్దార్ ఎన్.సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# బుద్ధి జ్ఞానం తెచ్చిన తంట పార్టీ సస్పెండ్ కి ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు పరిస్థితి.....

**పార్టీ కార్యకర్తకు ఏమైనా పార్టీ నాయకులు పట్టించుకోరా...**

**పట్టించుకుంటే ఫలితం జనసేన పార్టీలో ఇలా ఉంటుంది.....**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు జనసేన పార్టీ మార్చి 14న జరిగే ప్లీనరీ సమావేశానికి నియోజకవర్గంలో శంఖవరం రౌతులపూడి ప్రత్తిపాడు మండలాలకు చెందిన వివిధ గ్రామాలలో పర్యటించి జన సమీకరణకు వెళ్ళుతుండగా జరిగిన సంఘటన అతనిని ఆ పార్టీ నుండి సస్పెండ్ చేయడం. ఇది ఎంతవరకు సమంజసం అంటున్న ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు. మార్చి ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు మహిళలకు వరిపుల తమ్మయ్య బాబు శుభాకాంక్షలు తెలుపుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలను పర్యటించేందుకు వెళుతున్న తరుణంలో ప్రతిపాడు మండలం ధర్మవరం సమీపంలో ఉండగా జన సేన పార్టీకి చెందిన కార్యకర్త సెలపరెడ్డి వీరబాబు ఫోన్లో లింగంపర్తి గ్రామానికి చెందిన కాపారపు చంద్రకళ ఆమె కుమారుడు చంద్రశేఖర్ లకు కిర్లంపూడి మండలం బూరుపూడి సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఆటోని బస్సు ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలతో ఉన్నారని వారిని 108 వాహనంలో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపాడు. అయితే వారికి తీవ్రంగా దెబ్బలు తగిలి రక్తస్రావడం బాధపడుతున్న ఆసుపత్రి వైద్య సిబ్బంది ఎవ్వరు పట్టించుకోవటం లేదని వీరబాబు తెలపడంతో వరుపుల తమ్మయ్య బాబు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే వెనుతిరిగి ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు.

జనసేన పార్టీ కార్యకర్త అయిన లింగంపర్తి గ్రామానికి చెందిన కాపారపు చంద్రకళ భర్త వారి బంధువులు మధ్యాహ్నం రెండు గంటల నుండి విలపిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది పట్టించకపోవడంతో తమ్మయ్య బాబు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ న్ని ప్రమాదంలో తీవ్ర గాయాలతో బాధపడుతున్న బాధితులను పట్టించుకోకుండా ఎమ్మెల్సీ కేసు అవుతేనే గాని వైద్యం చేయమనడం ఎంతవరకు సబ్బువని ఆవేదన వ్యక్తం చేస్తూ బుద్ధి జ్ఞానం లేదా చదువుకున్నారు అని వ్యాఖ్యానించారు. ఆ మాటకే కొందరు వ్యక్తులు సెల్లో ఫీడింగ్ చేసి గ్రూపుల్లో పెట్టడంతో ఆ మాటలు పట్టుకున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వెంటనే వరుపులు తమ్మయ్య బాబుని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కొద్దిసేపట్లోనే ప్రకటించడం విడ్డూరం. పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోతే ఒక తంటా పట్టించుకుంటే సస్పెండా అని వరుపుల ఆవేద వ్యక్తం చేశారు. అక్కడ ఏమి జరిగింది ఎలా జరిగింది అసలు విషయం ఏంటి తెలుసుకోకుండానే ఇలాంటి తీవ్రమైన చర్యలు చేపట్టడం ఆ పార్టీకి ఎంతవరకు సభవు అని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ అధ్యక్షుడు చేసిన తీరుని ఎండగడుతూ ఆ పార్టీలోనే తీవ్ర అసంతృప్తి నాయకులు కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. వరుపులకు ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం ప్రత్తిపాడు రౌతులపూడి ఏలేశ్వరం మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలే కాకుండా ఇతర మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు వరుపుల తమ్మయ్య బాబుకు బాసటగా నిలుస్తూ సస్పెండ్ అయిన మరుక్షణం నుండి తండోపతండాలుగా లింగపర్తి గ్రామంలోని అతని స్వగృహానికి చేరుకొని వాదార్పు తెలుపుతున్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఈ సంఘటన జరగడం దానిపై పార్టీ నాయకుడు విచారణ చేయకుండా చర్యలు చేపట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

అయితే మార్చి 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా తరలి వచ్చేందుకు నాయకులు కార్యకర్తలు సిద్ధపడుతుండగా పార్టీ నాయకుడైన పవన్ కళ్యాణ్ మహిళలకు పార్టీ ఏమాత్రం గౌరవివ్వటం లేదని ప్రజలు అంటారనే ఉద్దేశంతోనే తమ్మయ్య బాబును పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. వాస్తవానికి అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్వేత ని ఏ మాత్రం కించపరచలేదని అయితే వైద్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్య వైఖరి కి నిరసన గా తమ్మయ్య బాబు ఆవేదన పడ్డారని తనను ఏమాత్రం పెద్దపరచలేదని డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్వేత స్వయంగా మంగళవారం సాయంత్రం లింగంపర్తి వచ్చి తమ్మయ్య బాబుని కలసి తన సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అయితే ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తుని గ్రామానికి చెందిన ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కోడలు వైఎస్ఆర్ పార్టీ అభిమాని అయిన డాక్టర్ సౌమ్య మైకెల్ కి ఈ వ్యవహారాన్ని ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలపడంతో ఆమె జిల్లా కలెక్టర్కు ఆపై ఉన్నతాధికారులకు తమ్మయ్య బాబుపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయాన్ని భూతద్దంలో పెట్టి ఎంత రచ్చ చేయడం జరిగిందని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలే తెలుపాయి. ఈ సంఘటనకు వాస్తవాలు తెలుసుకున్న ప్రభుత్వం ఆమెను వేరే ప్రాంతానికి బదిలీ చేయడం కూడా జరిగిందని అయితే ఆనాడు డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్వేతాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో తమ్మయ్య బాబుపై ఫిర్యాదు చేయమని ఒత్తిడి తేవడం కూడా జరగడంతో డాక్టర్ సౌమ్య కొత్తగా మూడు నెలల క్రితమే ఆ ఆసుపత్రికి రావడం కూడా జరిగిందని దీనితో ఏమి చేయాలో పాలు పోగా సెలవు పై వెళ్ళిపోయారు. ఇదిలా ఉండగా ఆ ఆసుపత్రి సూపర్డెంట్ సౌమ్య మైఖేల్ తనను ప్రభుత్వం బదిలీ చేయడంపై ఆందోళన చెంది అమరావతి వెళ్లి తనను తిరిగి ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేయాలని పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య సిబ్బంది రోగులు పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడమే కాకుండా ఆసుపత్రికి వచ్చే మందులను కూడా మందులు షాపులకు ప్రైవేట్ క్లినిక్ లకు అమ్మడం కూడా జరుగుతుందని ఈ వ్యవహారంలో ఉన్నతాధికా రులకు ప్రజలకు తెలుసని అయినా ఆ ఆసుపత్రి పై నిఘ పెట్టకుండా ఉండడంపై అనేక సందేహాలు వెల్లడవుతు న్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రమైన ప్రాంతంలోనే సామాన్యుల బీదలకు సరైన వైద్య సౌకర్యం అందకపోవడం ఆ గ్రామంలో ఎమ్మెల్యే ఉన్న పట్టించుకోకపోవడంపై పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ అధినేత ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీ ప్రస్తుతం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్లీనరీపైనే దృష్టి సారించడంతో ఈ వ్యవహారం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఏది ఏమైనా పార్టీ తన కార్యకర్తలను నాయకులను దృష్టిలో ఉంచుకొని న్యాయా న్యాయాలు తెలుసుకొని విమర్శ ఆత్మ విమర్శ చేసుకున్న తర్వాతనే నాయకుల పైన గాని కార్యకర్తల మీద గాని చర్యలు చేపట్టాలి. చెప్పుడు కొట్టి మాటలు విని జనసేన పార్టీ గాని తెలుగుదేశం పార్టీ గాని బిజెపి పార్టీ గాని మరి ఏ పార్టీ అయినా విచక్షణ జ్ఞానం లేకుండా చర్యలు చేపడితే తాము తీసుకున్న గోతిలో తామే పడతారనే సామెతను గుర్తు ఎరగాలని ప్రజలు కార్యకర్తలు నాయకులు ఆయా పార్టీలకు హితవు పలుకుతున్నారు.

# వృత్తి పోలీస్ అధికారి.. ప్రవృత్తి రచయిత..!!!-పీజీ పాఠ్యాంశాలుగా సుధాకర్ రచనలు





ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఓవైపు కర్తవ్యం బాధ్యతలు... మరోవైపు సమాజ హితం.. రెండింటికి సమ ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ అధికారి అటు వృత్తిని ఇటు ప్రవృత్తిని నిర్వహిస్తూ అందరి అభినందనలు పొందుతున్నారు. పోలీస్ అధికారిగా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ మరోవైపు తీరిక దొరికిన సమయాల్లో తనదైన శైలిలో రచనలు చేస్తున్నారు ఆయనే అదనపు ఎస్పీ, ప్రముఖ కవి, శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలం కడప నాగేపల్లి గ్రామానికి లోసారి సుధాకర్. ఆయన రచించిన ఎన్నో పుస్తకాలు సమాజాన్ని మేల్కొల్పే విధంగా, ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి. సుధాకర్ రచించిన రెండవ కావ్యం “తడియారని స్వప్నం” కవితా సంపుటిని శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం అక్కడి ఎంఏ విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చింది. ఈ విద్యా సంవత్సరం నుండి వచ్చే మూడు సంవత్సరాల పాటు ఎంఏ విద్యార్థులకు పాఠ్యాంశముగా బోధించనున్నట్టు తెలుగు శాఖ ప్రధానచార్యులు తెలియజేశారు.

తెలుగు సాహిత్య లోకంలో ఇది ఓ సువర్ణాధ్యాయమని, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు కవులు లోసారి సుధాకర్ ను అభినందనలతో ముంచెత్తుతున్నారు. తడియారని స్వప్నం కవిత్వంలో కవి లోసారి సుధాకర్ వస్తు వైవిధ్యం, సామాజిక స్పృహ, దళిత స్పృహ, స్త్రీ దృక్కోణం వంటి ఎన్నో అంశాలను స్పృశించారు. కరువు సీమగా పేరుగాంచిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని బుక్కపట్నం మండలం కడప నాగేపల్లి గ్రామంలో జన్మించిన లోసారి సుధాకర్ ఇదే శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 1990-92 విద్యా సంవత్సరంలో ఎంఏ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు.

అయితే కవిత్వం పైన ఆయనకున్న పట్టుతో ఎన్నో వైవిధ్యమైన కవితలను రచించి ప్రశంసలను అందుకున్నారు. ఆయన రచించిన పలు కవితలు ప్రముఖ దినపత్రికలు, వారపత్రికల్లో ప్రచురింపబడ్డాయి.

సుధాకర్ రచించిన కవితా సంపుటలను వేలాది మంది పీజీ విద్యార్థులు చదువుకొనే అవకాశం కలగడం అరుదైన విషయమని కర్నూలుకు చెందిన ప్రముఖ కవి , విశ్లేషకులు కెంగార మోహన్ అభిప్రాయపడ్డారు.

ఏ కవికైనా ఇంతకు మించిన అవార్డు ఏముంటుందని కవి లోసారి సుధాకర్ ను మోహన్ అభినందించారు.

ఇదిలా ఉండగా సుధాకర్ తొలుత రచించిన“ మైనపు బొమ్మలు “ కావ్యం సైతం పలు విశ్వవిద్యాలయాల పరిధిలోని పీజీ విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించబడుతోంది. కడప యోగి వేమన విశ్వవిద్యాలయం, అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, కర్నూల్ రాయలసీమ విశ్వవిద్యాలయాల్లో గత కొన్నేళ్లుగా ఎం.ఏ. లో పాఠ్యాంశాంగా విద్యార్థులకు బోధింపబడుతోంది.

అదే వరుసలో ఆయన రచించిన రెండవ కావ్యం “తడియారని స్వప్నం” శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం నందు ఈ విద్యా సంవత్సరం నుండి పాఠ్యాంశంగా చేర్చడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసు శాఖలో ఎస్సై స్థాయి నుంచి అదనపు ఎస్పీ స్థాయికి ఎదిగిన లోసారి సుధాకర్ మచ్చలేని అధికారిగా పేరు పొందారు.ప్రస్తుతం విజయవాడ అవినీతి నిరోధక శాఖ విభాగంలో అదనపు ఎస్పీగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. తన విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటూనే సమాజాన్ని తన కవితల ద్వారా మేల్కొల్పేందుకు కృషి చేస్తుండటం అభినందనీయం...హర్షనీయం.

## నా నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ శృతి మించి ప్రవర్తిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు

### - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మండలంలో నిన్న సాయంత్రం సబ్ డి ఎఫ్ వెంకటసుబ్బయ్య , మడకం రాజేష్ అనే వ్యక్తిని భౌతికంగా దాడి చేసిన ఘటన తెలుసుకుని ఈరోజు గవర్నమెంట్ ఆసుపత్రి-జంగారెడ్డిగూడెంలో చికిత్స పొందుతున్న రాజేష్ ను పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. మరియు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , బుట్టాయిగూడెం జనసేన మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు , బాధితుడిని దాడి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పత్రికా మీడియా ముఖంగా దాడి గల కారణాలు తెలుసుకుంటున్నాము, దీని మీద ఎంక్వేరీ చేసి, తప్పు ఎవరిదైనా క్షమించేది లేదు , దానికి తగ్గ చర్యలు తీసుకుంటాము అని తెలియజేశారు.

## ఛలో పిఠాపురంకు భారీగా హాజరుకానున్న జనసైనికులు.

### జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి బుట్టాయగూడెం మండలం నుండి భారీ సంఖ్యలో జనసైనికులు హాజరు కానున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ, బుట్టాయగూడెం జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు అధ్యక్షతన ఛలో పిఠాపురంపై సన్నాహ సమావేశం బుట్టాయగూడెంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బుచ్చిరాజు మాట్లాడుతూ ఛలో పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ప్రతి గ్రామపంచాయతీ నుండి ఎంతమంది వస్తారో ముందుగా తెలియచేయాలని కోరారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు చిర్రి బాలరాజు జనసైనికుల ప్రయాణం కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జనసేన పార్టీ క్రియ శీల సభ్యత్వం కలిగిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, కార్యదర్శులు జి ఎస్ ఎన్ నాయుడు, పద్మరాజు, వెంకటేశ్వరరావు, కైకాల సూరిబాబు, పున్నయ్య, పద్మరాజు,జనసైనికులు ,తదితరులు పాల్గొన్నారు.

## గునుపూడి శివాలయం హుండీ ఆదాయం 93 రోజులకు గాను రూ.12,65,994/-లు,.

### -అన్నదానం నిమిత్తం రూ.23,337/-.ఈవో రామకృష్ణంరాజు

ప్రజా భూమి భీమవరం




భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం కు చెందిన హుండీలు లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ ఈ లెక్కింపులో93 రోజులకు గాను రూ. 12,65,994/-లు, అన్నదానం నిమిత్తం రూ. 23,337/-లు నగదు వచ్చినట్లు ఆలయ రామకృష్ణంరాజు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామస్తులు, వీరవాసరం మండలం కొనితివాడ శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, కార్యనిర్వహణ అధికారి కే. శ్రీనివాసరావు, ఆలయ ఈవో రామకృష్ణంరాజు, బత్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరుబాటకు తరలి వెళ్ళిన వైఎస్ఆర్సిపి నాయకులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఫీజు పోరు కార్యక్రమానికి ఏలూరు జిల్లాకు తరలి వెళ్ళిన జీలుగుమిల్లి వైఎస్ఆర్సిపి నాయకులు. మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చందా ప్రసాద్ పిలుపుమేరకు ఉదయం నుండే జీలుగుమిల్లి చేరుకున్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఫీజు ఫోర్ పోరుబాట పట్టారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అతి తక్కువ కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజలు వ్యతిరేకతను ఎదుర్కొంటుందని అధ్యక్షులు ప్రసాద్ అన్నారు. అనంతరం వివిధ వాహనాలలో ఏలూరు జిల్లాలోని ఫైర్ స్టేషన్ సెంటర్ కి తరలి వెళ్లారు.

## వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, కామవరపుకోట



చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పిలుపు మేరకు స్థానిక కామవరపుకోట కొత్తూరు బస్టాండ్ దగ్గర గల వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో సాయన కనకరాజు మాజీ సొసైటీ అధ్యక్షులు, డాక్టర్ రామకృష్ణ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షులు, సాయిల స్వాతి అంగన్వాడీ విభాగం జిల్లా అధ్యక్షులు, నానాది సాగర్ టౌన్ ప్రెసిడెంట్, మేడంకి విజయరావు ఎంపీటీసీ, కరీముల్లా కన్నా కో ఆప్షన్ ఎంపీటీసీ, మేరుగు బాబురావు, ప్రచార కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుమ్మడి శ్రీను , చింతపల్లి సుదీర్, సకలబత్తుల అనిల్ , పోలిమెట్ల విజయ్ , మాజీ ఎంపీటీసీ మేడంకి వరహాలు , బట్ట సుబ్బారావు , బిరుదుగడ్డ మోహన్ , మేడంకి బుజ్జి , ప్రభాకర్ ఆనంద్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగదాంబ అమ్మవారి గుడి అభివృద్ధికి 50 వేలు విరాళం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి గ్రామంలో వేంచేసి ఉన్న జగదాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా గుడి అభివృద్ధికి తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఉత్సవాలు నిమిత్తం 50 వేల రూపాయలు అమ్మవారికి విరాళంగా ఇచ్చారు. బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము జీలుగుమిల్లిమండలబిజెపి సీనియర్ నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్ . బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డిసత్య వరప్రసాద్ రెడ్డి. మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ పసుపులేటి రాము . భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుచేతులమీదుగా ఆలయ కమిటీ అధ్యక్షులు చిర్రి వెంకటేశ్వరరావు కి అమ్మవారు ఆలయం వద్ద అందజేశారు.

## ఏలూరు జిల్లా ప్రత్యేక అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు: చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లాకు ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడనికి ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆమ్రపాలికి చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన ఏలూరు జిల్లాకు ఐఏఎస్ ఆమ్రపాలి ని నియమించడం పట్ల వారికి ప్రత్యేకమైన హృదయపూర్వక కృతజ్ఞతలు. చింతలపూడి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## 2029ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**అబద్ధపు ప్రచారం, మాయమాటలతో అధికార పీఠం ఎక్కిన కూటమి**

**ప్రజలిచ్చిన హామీలు నెరవేర్చక పోవడం దారుణం**

**వైస్సార్ సిపి ఆవిర్భావ వేడుకలో మాజీ ఎంపీ భరత్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భరత్ రామ్ ఆధ్వర్యంలో స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, బిసి రాష్ట్ర నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, వైసిపి నాయకులు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, పోలు విజయలక్ష్మి , వాసంశెట్టి గంగాధరరావు, దాసి వెంకట్రావు, బిల్డర్ చిన్న, కానుబోయిన సాగర్,



మార్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ, డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి జగన్మోహన్ రెడ్డి ఎన్ని కష్టాలు పడ్డారో, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో చూశామని అన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకిచ్చిన హామీలను జగన్ నెరవేర్చారని భరత్ అన్నారు. అయితే అబద్ధపు ప్రచారంతో మాయమాటలు చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. త్రేతాయుగంలో శ్రీరాముడుకి కూడా అరణ్యవాసం తప్పలేదని, ప్రస్తుతం మనకు కూడా ఇది అరణ్యవాసమేమని భరత్ వ్యాఖ్యానించారు. 2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోవద్దు

### -ఆదిత్యలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం

ప్రజాభూమి గండేపల్లి.




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా కె రవి శంకర్ తెలియజేసారు. ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిధి గా గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యువి శివ నాగబాబు,పెద్దాపురం సబ్ ఇన్స్పెక్టర్ వి మౌనిక విచ్చేసారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ మన మాటల ద్వారా లేదా చర్యల ద్వారా ఇతర విద్యార్థిని వేధించిన, ఆటపట్టించడం లేదా దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యల ద్వారా చికాకు,కష్టం,మానసిక హాని, భయం వంటి క్రమశిక్షణా రహిత కార్యకలాపాలకు పాల్పడటం ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయని తెలిపారు.ర్యాగింగ్ చేయడం వలన వచ్చే అనర్థాలు,యాంటీ ర్యాగింగ్ చట్టం,ర్యాగింగ్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ర్యాగింగ్ వలన నిజ జీవితంలో జరిగిన విషయాలు ఉదహరిస్తూ విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించారు. సీనియర్స్, జూనియర్స్ కి మధ్య స్నేహ భావం పెంపొందేలా కళాశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. మనమందరం కలిసి ర్యాగింగ్ రహిత క్యాంపస్ ని కొనసాగించాలని విద్యార్థులను ప్రోత్సహించాలి అని కోరారు. 112 నెంబర్ కు డయల్ చేయడం వలన ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా రక్షణ పొందవచ్చు, శక్తీ యాప్ గురించి విద్యార్థులకు తెలిపారు. రోడ్ సేఫ్టీ, ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,ఆడపిల్లలు ఎలా అప్రమత్తంగా ఉండాలి మరియు మత్తు,గంజాయి వంటి పదార్థాలకు అలవాటు పడటం వలన విద్యార్థులు వారి భవిష్యత్తును ఎలా కోల్పోతున్నారు అనేది వీడియో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## అగ్ని బాధితులకు కృష్ణార్జున ఫౌండేషన్ నిత్యావసర సరుకులు వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోనీ రామవరం పాడు గ్రామంలో ఇటీవల"సోలం నరసింహారావు కు చెందిన ఇల్లు విద్యుత్ ఘాతానికి పూర్తిగా దగ్ధం కావడంతో, బాధిత కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న "కృష్ణార్జున ఫౌండేషన్" అధ్యక్షుడు "కాకునూరు కృష్ణార్జున రావు బాధిత కుటుంబానికి బియ్యం', కూరగాయలు, నూనె డబ్బా, సబ్బులు, బకెట్, చాప, కుర్చీ, మొదలైన నిత్యవసర సరుకులను బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా" కాకునూరు కృష్ణార్జున రావు' మాట్లాడుతూ...ఎవరికి ఎప్పుడు ఏ ఆపద కలిగిన మా సంస్థ సాయం చేయడానికి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రామారావు,



నోముల శ్రీనివాసరావు, మరియు బాగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హేమంత్ రాజుకు భార్య వియోగం

ప్రజాభూమి, జీలుగుమిల్లి

డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న తెల్లం హేమంత్ రాజు భార్య వెంకట్ లక్ష్మి (25) బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందినట్లు రాజు తండ్రి సిపి ఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు చెప్పారు. ఆయన కథనం ప్రకారం రాజు భార్యకు బ్రెయిన్ క్యాన్సర్ సోకిందని గత సంవత్సరం కాలం నుండి కార్పొరేట్ సంస్థలలో కూడా వైద్యం చేయించామని చెప్పారు. నిన్న రాత్రి ఆమె అస్వస్థకు గురవడంతో ఏలూరు ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు చెప్పారు. రాజుకు సంవత్సరం పాప కూడా ఉన్నట్లు చెప్పారు.



విలేకరు హేమంత్ రాజు భార్య మృతి చెందడంతో జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లోని పలురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు . జీలుగుమిల్లి మండలంలోని జగదాంబ అమ్మవారి గ్రూపు సభ్యులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కడిమి సాయి, ఏసుబాబు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు. సిపిఐ, సిపిఎం, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సంతాపం తెలిపారు. సిఐటియు నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంతాపం తెలిపారు. బిజెపి మండల కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, సిఐటియు నాయకులు కొండలరావు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



## నిర్వాసితులకు, మీడియా మిత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నపం

### ( ఏ ఎస్ డి ఎస్ అధినేత వి గాంధీబాబు)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గ్రూప్‌లలో ఇష్టం వచ్చినట్లు గా మెసేజ్‌లు పెడుతుండటం సరైన పద్ధతి కాదు అని, నిర్వాసితుల పక్షాన చట్టబద్ధంగా నేను ఎప్పుడూ ముందుంటాను అని, మాట్లాడడం జరిగిందనీ, నిర్వాసితులకు, మీడియా మిత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించేది ఏమిటంటే కొన్ని పత్రికల్లో వేరే విధంగా రాయడాన్ని నేను ఖండిస్తున్నాను అని, స్థానిక ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత వి గాంధీ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఎంపీడీవో ఆఫీసులో జరిగిన నిర్వాసితుల ఐక్యవేదికకు నన్ను ఆహ్వానించగా నేను వెళ్లి మాట్లాడిన విషయాలు ఏమిటంటే చట్టం ఏం చెబుతుంది, పేర్లు మిస్ అవడానికి కారణాలు, లాగిన్ సమస్యలు, పీ డి ఎఫ్ అంటే ఏమిటి, ఎవరికి డబ్బులు వస్తాయి, ఎవరికి రావు. చట్టబద్ధంగా ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరుగుతుంది. ఎవరికి డబ్బులు ఇవ్వనవసరం లేదు అని చెప్పానని అన్నారు. గ్రామ సభలు జరిగే సమయంలో నిస్వార్థంగా, రాజకీయాలకు అతీతంగా అవి జరిగే విధంగా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందనీ, గ్రామ సభలకు అధికారులు రికార్డులతో హాజరు కావాలి అని, అందజేసిన ధరకస్తులకు రసీదులు ఇవ్వాలి అని, కాంటూరు ప్రకారం అన్ని గ్రామాల నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని నేను చెప్పాను అని పేర్కొన్నారు.

## ఘనంగా వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుక.

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల కేంద్రం రేఖపల్లిలో ఘనంగా వైసీపీ 15వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నున్న జండా దిమ్మ వద్ద మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు జండా ఎగుర వేసీ అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ, వైఎస్ఆర్సీపీ అధికారంలో వున్నప్పుడు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టరని, రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజులలో మళ్ళీ



వైఎస్ఆర్సీపీ విజయం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, వడ్డీగూడెం ఉపసర్పంచ్ కోట్ల శ్రీను,కార్యకర్తలు ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల నాయకులు మామిడి బాలాజీ, కార్యకర్తలు ముత్యాల సుమన్, మడకం కన్నారావు, ముత్యాల రామారావు, బొడ్డు సంతోష్, పలివెల పవన్, వరక రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ గ్లకోమా " దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక రామారావుపేట లో ఉన్న జయంతి కంటి ఆసుపత్రి లో ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సంధర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ,గ్లకోమా పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" గ్లకోమా (గ్లాకమా ) అనేది ఒక రకమైన కంటి వ్యాధి అని. ప్రస్తుతం ఈ వ్యాధికి మంచి వైద్యము అందుబాటులోకి వచ్చిందని. (గ్లకోమా) పైకేమీ అనుమానం రానీయకుండానే క్రమంగా చూపును హరించేస్తుందని అన్నారు.ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా శ్రీకాంత్ మాట్లాడుతూ"సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని,గ్లాకోమా ఒక సంక్లిష్టమైనది కంటి పరిస్థితి అని,కంటి లోపల ఉండే ఈ ఒత్తిడి కంటిలోపలి దృష్టి నాడిని దెబ్బతీస్తుందని, ఇది కంటి నుండి మెదడుకు దృశ్య సమాచారాన్ని ప్రసారం చేయడానికి బాధ్యత వహిస్తుందనిబీ చికిత్స చేయకుండా వదిలేస్తే, గ్లాకోమా ప్రగతిశీల మరియు కోలుకోలేని దృష్టిని కోల్పోయేలా చేసి, చివరికి అంధత్వానికి దారితీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డా జయంతి, డా చైతన్య, డా సిరాజ్, డా శ్రీవల్లి పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై మహిళలకు అవగాహన ఉండాలి

ప్రజాభూమి గండేపల్లి.



మండల కేంద్రమైన . గ్రామంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో బుధవారం మండల మరియు గ్రామ సమాఖ్య ప్రతినిధులకు,వివొఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమం పడాల చారిటబల్ ట్రస్ట్ మరియు డిఆర్ డి ఎ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహిళల యొక్క చట్టాలు మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యాచారాలు మరియు ఫోక్సొ చట్టం యొక్క విధివిదానాలు సమాజం లో చిన్న పిల్లలపై జరుగుతున్న అన్యాయాలు గురించి మహిళలు తప్పనిసరిగా అవగహన కలిగి ఉండాలి అని అన్నారు.పవర్ పాయింట్ ప్రజంటెషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ హెచ్ డి జందర్ ఎపిఎం అనిల్, గండేపల్లి ఏపీఎం సన్యాసిరావు, పడాల చారిటబల్ ట్రస్ట్ సిబ్బంది,గ్రామసమాఖ్య ప్రతినిధులు, సిసిలు,అకౌంటెంట్ వివొఎ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

ప్రజా భూమి గండేపల్లి .



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలోబుధవారం రబీ-24 -25 సీజన్ కు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ పై ధాన్యం కొనుగోలు సిబ్బందికి,రైతు సేవా కేంద్రాల వ్యవసాయ,ఉద్యాన సహాయకులుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం పౌరసరఫరాల శాఖ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా టెక్నికల్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం రవాణా వాహనాలు నమోదు మరియు రైతు వారి కొనుగోలు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎమ్ఎల్ఓ పాయింట్ ఇన్చార్జి చక్రి మాట్లాడుతూ ధాన్యం నాణ్యత ప్రమానాలు నిర్ధారణ పై వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ సద్గురుమూర్తి, సివిల్ సప్లై పర్సన్ వీరాస్వామి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వంద శాతం పన్నుల వసూళ్లు జరగాలి: ఎంపీడీవో నాతి బుజ్జి

ప్రజా భూమి గండేపల్లి .



మార్చి నెల ముగిసే లోపు వంద శాతం పన్నుల వసూళ్లు జరగాలని పన్నుల వసూళ్లలో అలసత్వం చూపరాదని ఎంపీడీవో నాతి బుజ్జి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఫిర్యాదుదారుని ఫీడ్ బ్యాక్ తీసుకొనుటపై జిల్లా కేంద్రం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.ట్రైనింగ్ అనంతరం కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, జిల్లా కలక్టర్ ఆదేశాల ప్రకారం సిటిజెన్ ఫీడ్ బ్యాక్ నమోదుకు సంబందించిన ముఖ్య సూచనలు ఎంపీడీఓ తెలిపారు . మరియు ప్రభుత్వ ప్రైవేట్ ప్రజా భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన %ూ%4 సర్వే మరియు గ్రామ సచివాలయం ద్వారా జరుగుతున్న ఇతర సర్వే లను సమీక్షించారు.మార్చి నెలాఖరు నాటికి వంద శాతం పన్నుల వసూళ్లు జరగాలనీ, ఇంటి ఇంటికి చెత్త సేకరణ పై అవగాహన కల్పించాలనీ, మార్చి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో బాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా విస్తృత ప్రచారం కల్పించాలని, వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్డీ కె చంద్ర శేఖర్,ఏఓ చంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తామరాడలో సిసి రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో ఎంపిటీసీ నిధులతో జనసేన ఎంపీటీసీ గోకేడ రాజా తామరాడ కొబ్బరి తోట కాలనీలో వేస్తున్న సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపిటీసీ గోకేడ సత్యనారాయణ, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, సత్యంశెట్టి గణేష్,పసుపులేటి శివ, ద్వారపూరెడ్డి కృష్ణ, పెదిరెడ్డి రాంబాబు, గెద్దం దుర్గా, గోడి ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం

### కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సమన్వయ సమావేశం నిర్వహించారు జనసేన పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, లారీ యూనియన్ లీడర్స్ తో సమావేశం నిర్వహించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం లో మర్చి 14 తేది న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా,బుధవారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు, యూనియన్ లీడర్లతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశమునకు వైద్య ఆరోగ్య విభాగం, రోడ్డు అండ్ భవనములు విభాగం, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ, నేషనల్ హైవే, లారీ అసోసియేషన్ మరియు ఆటో యూనియన్ల నుండి హాజరయ్యారు.ఈ జనసేన ఆవిర్భావ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేటట్టు, శాఖల మధ్య సమన్వయం ఉండుటకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశమునకు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, డి ఎస్ పి ఏ ఆర్ శ్రీ హరి రావు, జిల్లా కార్యాలయాల్లో వివిధ భాగాల ఇన్స్పెక్టర్లు,లారీ యూనియన్ అసోసియేషన్, ఆటో యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

## దాల్వా సాగు కోత దశకు ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.

### రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శిక్షణా కార్యక్రమం..

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి)ఈ శిక్షణా కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దాల్వా సాగు కోత దశకు చేరుకున్నందున ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రతీ రైతూ కనీస మద్దతు ధర పొందే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఒ జి.రవి సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్.దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సివిల్ సప్లై పి. నాగ ప్రసాద్ , అన్ని గ్రామాల వి.ఆర్.ఓ లు , రైతు సేవా కేంద్రాల ఇంచార్జులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి ప్రతిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించిన ప్రత్తిపాడు మండల టిడిపి నాయకులు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అర్ధికముగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి పథకం క్రింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. టైలరింగ్ లో ఆశక్తి గల మహిళలందరూ స్థానిక సచివాలయంలో గానీ, మీసేవలో గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు టైలరింగ్ లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పించి, అనంతరం ఉచితముగా కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు. అర్హతలు ఈ క్రింది విధంగా ఉండాలన్నారు. మహిళా లబ్ధిదారులకు 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారై ఉండాలన్నారు రైస్ కార్డు కలిగి ఉండాలి. కమ్యూనిటీ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు.ఆధార్ కార్డు మరియు మొబైల్ ఉండాలి.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు మండల పార్టీ సెక్రటరీ జంకల పకీరు , ఏలూరు సర్పంచ్ రొంగల సత్తిబాబు సుబ్బారెడ్డి సాగర్ నీటి సంఘం అధ్యక్షులు ఇళ్ళ అప్పారావు , టిడిపి నాయకులు బొల్లు కొండబాబు మిరియాల శ్రీను , అడ్డాల త్రిమూర్తులు , గోకవరం సర్పంచ్ వనపర్తి నాగేశ్వరావు , దాట్ల అప్పన్నబాబు దాట్ల కృష్ణబాబు , బొల్లు వెంకటేశ్వర రావు తూము కొండబాబు జువ్విన తిరుపతిరావు రావూరి తాతాజీ మదినే దొరబాబు సుంకర సోమరాజు, పోలిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత తో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది

### ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






కూటమి ప్రభుత్వం మహిళల సాధికారతతో వారి ఆర్థిక స్వలంబనకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి బుధవారం వెల్లడించారు. ఆయన అధ్యక్షతన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ 18 సంవత్సరాలనుండి 50 సంవత్సరాల లోపు మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా వారికి మిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను లబ్ధిదారులైన మహిళలకు రేషన్ కార్డు కమ్యూనిటీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు ఉండాలన్నారు. టైలరింగ్ లో ఆసక్తిగల మహిళలందరూ స్థానిక సచివాలయాల్లో గాని మీసేవ కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు టైలరింగ్ లో నిష్ణులైన వారి ద్వారా మహిళకు కుట్టు శిక్షణలో శిక్షణ ఇవ్వబడుతుందని నరసింహమూర్తి వెల్లడించారు. సమావేశం అనంతరం నూతనంగా ఏలేశ్వరం మండల పత్రిక విలేకర్ల అధ్యక్షుడు ఉపాధ్యక్షులైన స్వర్ణ పూడి శ్రీనివాసరావుని కోరాడ శ్రీనివాసరావులకు దుస్సాలు కప్పి గొల్లపల్లి నరసింహమూర్తి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు కొప్పుల బాబ్జి బస్సా ప్రసాద్ పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల జనసైనికులతో సమావేశం నిర్వహించిన ఆవిర్భావ సభ కోఆర్డినేటర్లు, తుమ్మలపల్లి రమేష్

### నియోజకవర్గ నుంచి 20వేల మంది హాజరవుతామన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట





జగంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జి.రాగంపేట శివారున పరిణయ ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు సంబంధించి జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండల జనసైనికులు సమాయత్తం చేయడానికి ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్లు గాంధీ, శ్యాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షణలో ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు మార్చి 14న జరిగే ఆవిర్భావ సభకు నాలుగు మండల జనసైనికులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవిర్భావ సభకు భారీ జనాల్ని తరలించడానికి జనసైనికులకు దిశా నిర్దేశం చేశారు. కోఆర్డినేటర్ అయిన అక్కల గాంధీ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో మొన్న 8 వ తారీఖున నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మీటింగ్ అత్యంత అద్భుతంగా తుమ్మలపల్లి రమేష్ గారు నిర్వహించారు అని, అలాగే నియోజకవర్గ ప్రజలను జనసైనికులను జనసేన కార్యకర్తలను ఆవిర్భావ సభకు తరలించడానికి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ భారీ స్థాయిలో వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి జన సైనికులు అందరూ కూడా తుమ్మలపల్లి రమేష్ గారి నాయకత్వంలో 14 వ తారీఖున భారీ స్థాయిలో పిఠాపురం కదిలి రావాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ఆవిర్భావ సభ ఒక పండగ వాతావరణం జరుపుకోవడానికి పవన్ కళ్యాణ్ గారు ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నారని, అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జన సైనికులు ఇంటింటికి వెళ్లి అందరిని ప్రజల్ని ఆహ్వానిస్తున్నారని, ఆవిర్భావ సభకు జగంపేట నియోజకవర్గం నుంచి 20వేల మంది హాజరవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు అక్కల గాంధీ, శ్యామ్ సుధాకర్ రావు, మరిసే రామకృష్ణ, ఉలిసి ఐ రాజు, సింగలూరి రాందీపు, గోకవరం మండల టౌన్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, అరినే రాజేష్,ఎంపీటీసీ దొడ్డ శ్రీను, ఎల్లపు దొరబాబు,సీనియర్ నాయకులు కంచే కోటీ, నల్లల శివ, గంధం ప్రభాకర్,కాకిలేటి బాబ్జి,దేగల విజయ్,శివరామకృష్ణ, మిరియాల గాంధీ, నాని, గంటా తేజ, సత్తి సోమరాజు, పితాని వీరబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సమన్వయ నూతన కమిటీలను ఏర్పాటు.

### తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టీ కే విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో పార్టీని వివిధ స్థాయిలలో ఏ విధంగా బలపరిచి గ్రామ గ్రామానికి గడపగడపకి కాంగ్రెస్ పార్టీని చేరువ ఏ విధంగా చేయాలి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా మళ్లీ ఎస్టాబ్లిష్మెంట్ చేయాలి 2029 లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బలపరిచేటట్టు ప్రజల సహకారంతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అధికారంలోకి తీసుకురావాలి అనే అంశాలపై చర్చించి అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. బిక్కవోలు, రంగంపేట బ్లాక్ 1 ప్రెసిడెంట్ గా కరి రామకృష్ణారెడ్డి ని, అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా కె.వి.రెడ్డి ని, వైస్ చైర్మన్ గా కోణాల రాజారెడ్డి ని, అనపర్తి మండల క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ గా పి. జాన్ ని, కాంగ్రెస్ పార్టీ స్టేట్ క్రిస్టియన్ జనరల్ సెక్రటరీగా కె. వేగానందం ని, జిల్లా క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా వి. నతానియల్ గారిని, అనపర్తి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా గుండపు ఏసు ని, బిక్కవోలు మండల క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా జి. చెన్నయ్య లను ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంత్రి నారాయణ హామీ**
**- పలు అంశాల పై సుదీర్ఘంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము/అమరావతి**

అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించాలని స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో పలు అంశాల మీద సుదీర్ఘంగా మాట్లాడారు. ముందుగా తుగ్లక్ చర్యలతో అధ్వాన్నంగా మారిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. తుగ్లక్ చెత్త పన్ను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణాభివృద్ధికి రూ.13వేల కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి మున్సిపాలిటి అభివృద్ధికి రూ .5కోట్లు ఇవ్వడం వలన పట్టణాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాల్టీకి అందడం చాలా మంచి పరిణామమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు ప్రారంభించారని, మరో 200 క్యాంటీన్లు త్వరలోనే ప్రారంభించడం వలన ఎంతో మంది ఆకలి తీరుతుందని అన్నారు. అమరావతికి గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా నిధులు వచ్చాయని, సుమారు రూ.15వేల కోట్ల నిధులు వచ్చాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనతేనన్నారు. గతంలో పట్టణ ప్రజలపై చాలా రూపాల్లో భారం మోపారన్నారు. చెత్త, మురుగు, మంటినీటిపై కూడా పన్నులు వేసి సుమారు రూ.10వేల కోట్లు వసూళ్లు చేశారన్నారు. అమృత్-1, అమృత్-2, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకొచ్చి.. దానిని పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. మరోవైపు అనంతపురం నగరంలో సమస్యల మీద కూడా దగ్గుపాటి ప్రస్తావించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తాను మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాలనీల్లోకి వెళ్తుంటే ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయంచి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో 3.20లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్యూరిఫై చేస్తామంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి డమ్మీ మేయర్ వసీంను అడ్డం పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. దీనిపై విచారణ జరిపి.. డబ్బు రికవరీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ కచ్చితంగా ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు వివరించండి

**-మెప్మా విభాగ సమీక్షలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్**



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరించి, అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మెప్మా విభాగం అధికారులకు ఆదేశించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో మెప్మా డీఎంసీ గంగులయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. మహిళలు ఏ రంగంలో రాణిస్తున్నారు గుర్తించి ఆయా రంగాల్లో ప్రత్యేక శిక్షణలను సైతం ఇప్పించి, ఆయా రంగాల్లో రాణించే విధంగా బ్యాంకు అధికారులతో చర్చించి విరివిగా ఋణాలను సైతం ఇప్పించాలన్నారు. అన్ని సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, మెప్మా సిఓ లు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ ఎలా ఆవిర్భావం జరిగింది, గత 15 సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఎలా కృషి చేసిందో వివరించారు. వైకాపాలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, వైసిపి నాయకులు వేణు రెడ్డి, రాము, మహేష్ గౌడ్, జనార్దన్ రెడ్డి, రామ్మూర్తి, కవిత, సాహేరా బాను, పలువురు కౌన్సిలర్లతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**-మెప్మా ఉత్పత్తులపై విస్తృత అవగాహన కల్పించాలి**




**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

స్వయం సహాయక సంఘాల లోని మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు 14వ వార్డు సూగూరు కమ్యూనిటీ హాల్ లో మహిళలు తయారుచేసిన ఉత్పత్తుల ను వావ్ జెని యాప్ ద్వారా కొనుగోలు చేసిన ఉత్పత్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. మహిళా సంఘాలు రాష్ట్రం లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూ వారి యొక్క ఉనికి ప్రపంచ స్థాయికి తీసుకొని పోవడం లో మంచి పాత్ర పోషించి ఆంధ్రప్రదేశ్ మెప్మా ని గిన్నీస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు లో పేరు నమోదు చేసుకొని ప్రపంచానికి మహిళల శక్తిని చూపించారు. కూటమి ప్రభుత్వం మహిళలను అన్ని విధాలా ఆదుకునేందుకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలను మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించి సకాలంలో బ్యాంకులకు వాపస్ చెల్లించడం వల్ల తిరిగి మరింత అధిక మొత్తంలో రుణాలను పొందవచ్చని తెలిపారు. మహిళలు తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు సమాజాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు హనుమంతు, మోదా శివ, అన్వర్ డి.యం.సి. ఎల్.గంగులయ్య, సి.ఓ. లు తోసిఫ్, నాగేశ్వరి, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగరత్న, డి.ఆర్.పి. సాయి హరి, డి.ఈ.ఓ. ఇబ్రహీం ఖాన్, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ విజయలక్ష్మి, పట్టణ సమాఖ్య లీడర్లు సరస్వతి, నలినాక్షి, సుజాత మరియు పట్టణ సమాఖ్య ఆర్.పి.లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి 10 ఎకరాల వరకు రాయితీ వర్తింపజేసి ఆదుకోండి

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి :**



సత్య సాయి అనంతపురం జిల్లా రైతాంగానికి వ్యవసాయ సంక్షేమ పథకాలలో ప్రత్యేక మినహాయింపు ఇచ్చి 10 ఎకరాల వరకు వర్తింపుజేసేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా బుధవారం జీరో అవర్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో అనంతపురం ఉమ్మడి జిల్లాను ప్రత్యేక దృష్టితో చూస్తూ వ్యవసాయ పరికరాలను పెద్ద రైతులకు 90 శాతం సబ్సిడీతో అప్పట్లో రైతులకు 10 ఎకరాల వరకు వర్తించేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత వైసిపి పాలనలో పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడీతో మిగతా ఎస్సీ , ఎస్టీ రైతులకు 50% రాయితీ తో వ్యవసాయ పరికరాలను అందించడం వల్ల ప్రస్తుతం ఈ ఉమ్మడి జిల్లాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయి అన్నదాతలు అప్పుల్లో కూరుకపోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమను మరియు ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని , ఆ దిశగా అన్నదాతలు అడుగులు వేయాలంటే సత్యసాయి ,అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాల కోసం ఒకొక్క రైతుకు 10 ఎకరాల వరకు వ్యవసాయ రంగంలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వ్యవసాయ రంగంలో పెద్ద రైతులకు 90% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీలకు 100% రాయితీతో డ్రిప్పు, స్ప్రింకర్లు,వ్యవసాయ పరికరాలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. రాయలసీమకు మరి ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం ,ఆ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.

# హోరెత్తిన 'యువత పోరు': అనంతలో కదం తొక్కిన విద్యార్థులు, యువకులు

**అనంతపురంలోని జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**
**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో సాగిన ర్యాలీ**





**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**

విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలే అజెండాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన 'యువత పోరు' హోరెత్తింది. బుధవారం ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో యువత, విద్యార్థులు అమ్మ డిమాండ్ల సాధన కోసం కదంతొక్కారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. తొలుత జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన ర్యాలీ సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. అనంతరం నేతలు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అనంత వెంకటరామిరెడ్డి కలెక్టర్కు వివరించారు. అంతకుముందు కార్యక్రమంలో అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ప్రతి త్రైమాసికానికీ డబ్బులు ఠంచనుగా జమ అయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు 5 త్రైమాసికాలు గడిచిపోయినా బకాయిలు పడక పోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని వివరించారు. నిరుపేదల ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నేడు సకాలంలో అందడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్ నిధులు రాకపోవడంతో అప్పులు చేసి తల్లిదండ్రులు కొందరు ఫీజులు కట్టుకుంటున్నారని, చివరకు ఆ అప్పులు తీర్చలేక సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో ఫీజులు కట్టలేని విద్యార్థులను కాలేజీలకు రావొద్దంటూ యాజమాన్యాలు చెబుతున్నాయని, దీంతో పిల్లలు పనులకు వెళ్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా గత ఏడాది జనవరి%-%మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. ఇక ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టామని, అందులో 5 కళాశాలల్లో తరగతులు గత ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. మిగిలిన వాటిలో తరగతులు ప్రారంభించాల్సి ఉండగా.. వాటిని ప్రైవేటీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని, ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ లేఖ రాయడం దురదష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే ఈ విధానాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని, ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలను నడపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని.. అలాగే, ఈ పథకాలకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు పెంచి సకాలంలో నిధులను విడుదల చేయాలని కోరారు. యువత పోరుకు ఐక్య విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకె శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకె చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలరుల, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మూడు రోజుల్లో కార్మికులకు వేతనాలు చెల్లించాలి-కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీ నరసయ్య

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రూరల్ మండలం గోల్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న ఓస్వెల్ స్మేల్టర్స్ స్టీలు పరిశ్రమలో వలస కార్మికులకు జరిగిన అన్యాయంపై కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు సంబంధిత అధికారులకు విన్నవించారు. దీనిపై స్పందించిన కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీ నరసయ్య బుధవారం పరిశ్రమను అకస్మిక తనిఖీ చేశారు. పరిశ్రమలో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, స్థానికులు ఎంతమంది ఉన్నారు, వలస కార్మికులు ఎంతమంది ఉన్నారు, వీరిని ఏ గుత్తేదారుడి ద్వారా నియామకాలు చేసుకున్నారు, కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఎంత ఇస్తున్నారు తదితర విషయాలను పరిశ్రమ యాజమాన్యం నుంచి సేకరించడంతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, గుత్తేదారుడి ద్వారా నియమించుకున్న 24 మంది కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని పరిశీలనలో తేలిందని తెలిపారు. వీరందరికీ మూడు రోజుల్లో వారికి రావాల్సిన వేతనాలు అన్నింటిని కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలా చేయని పక్షంలో పరిశ్రమ యాజమాన్యంపై కార్మిక శాఖ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. పరిశ్రమల్లో విధులు నిర్వహించే కార్మికులకు యాజమాన్యాలు అన్యాయం చేయాలని చూస్తే సహించే ప్రసక్తే ఉండదన్నారు. ప్రతి పరిశ్రమ నిర్వాహకులు కార్మిక శాఖ నిబంధనల మేరకు పరిశ్రమలను నిర్వహించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే వారికి ఎంతటి పలుకుబడి ఉన్నా సహించే ప్రసక్తే లేదని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో స్థానిక సహాయ కార్మిక శాఖ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ వ్యాప్తంగా ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని నీటి సరఫరా విభాగం ఇంజనీర్ లతో పాటు సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి నీటి సరఫరా విభాగంపై సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో చైర్మన్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గొల్లపల్లి నుంచి హిందూపురం కు ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పలు వార్డుల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. నీటి సరఫరా విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదే విధంగా సంబంధిత ఇంజనీర్లకు సూచిస్తూ వేసవి దృష్ట్యా నీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. పైప్ లైన్ లేని ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారి శుద్ధ్యం తో పాటు నీటి సరఫరాకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వార్డు స్థాయిలో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ సెక్రటరీలు, ఫిట్టర్లు, వాటర్ మ్యాన్లు ఎప్పటి కప్పుడు వారి పరిధిలో పైప్ లైన్ నిర్వహణపై పరిశీలన చేస్తూ ఉండాలన్నారు. లీకేజీలు ఎక్కడ జరిగిన వెంటనే చర్యలు తీసుకుని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజయనీర్ మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీయర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాభూమి, లేపాక్షి:**



మండల కేంద్రమైన లేపాక్షి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి , కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ప్రధానంగా అన్ని వర్గాల ప్రజల పిల్లలకు విద్యా దీవెన, వసతి దీవెనలను క్రమం తప్పక ఐదు సంవత్సరాల పాటు వైకాపాలనలో అందించడం జరిగిందన్నారు. విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైకాపా నేతలు లేపాక్షి నారాయణస్వామి, హనూక్, శ్రీనివాస్ రెడ్డి, చలపతి, మల్లన్న,రామాంజి,పాల్గొన్నారు.

## చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయకండి
### చెత్తను చెత్త బండ్లకే ఇవ్వండి :కమిషనర్ రాముడు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయరాదని చెత్త సేకరణ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ డి రాముడు ప్రజల ను కోరారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాంపురం లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను,నీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెత్తను ప్రజలు ఎక్కడపడితే అక్కడ పారవేస్తున్నారని, అలా పారవేయకుండా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అవసరమయిన ప్రతి చోటా వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ డిఈ చిదానంద రెడ్డి, ఏఈ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం శివార్లలోని శిల్పారామంలో నందిరెడ్డి గంగాదేవి, లక్ష్మి నారాయణ రెడ్డి ల కుమారుడు మణికంఠేశ్వర రెడ్డి, శిరీష వివాహానికి బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి హాజరై నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆమె దీవించారు. అలాగే లింగాలలో కేశం రెడ్డి వసుంధర, కేశంరెడ్డి వెంకట రఘుకేశవరెడ్డి ల కుమార్తె కీర్తి రెడ్డి, భరత్ కుమార్ రెడ్డిల రిసెప్షన్ వేడుకలకు ఆమె హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో వెంట్రుకలకు,పుస్తక విక్రయం నకు బహిరంగ వేలం పాట



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం నందు భక్తులు సమర్పించు తల వెంట్రుకలకు,పుస్తక విక్రయం నకు బహిరంగ వేలం పాట నిర్వహించిన మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి.ఉత్కంఠ భరితముగా సాగిన తల వెంట్రుకల బహిరంగ వేలం పాటలో 93 లక్షల 25 వేలకు తల వెంట్రుకల వేలాన్ని ధకించుకున్న ఎం ఆర్ ప్రాజెక్ట్ వాస్తవ్యులు అనంతపురం.తాత్కాలికంగా వాయిదా పడ్డ పుస్తక విక్రయశాల వేలం పాట పుస్తక విక్రయశాల తదుపరి వేలంపాటను త్వరలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామన్న ఫిట్ పర్సన్, దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి..

ఛలో పిఠాపురం సభకు తరలి రండి

## గోడ పత్రాలను ఆవిష్కరించిన జిల్లా జనసేన నాయకులు భరత్,కృష్ణ మూర్తి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



చలో పిఠాపురం పిలుపుతో ఈనెల 14వ తేదీన కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాలలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు ప్రతి జనసేన సైనికుడు కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు జిల్లా పార్లమెంటు బాధ్యతలు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర సూచనల మేరకు జనసేన నాయకులు లక్ష్మీ భరత్ అధ్యక్షతన గోశెట్టి శీలంగారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం నాడు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కోడలు నందు చలో పిఠాపురం గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న కాకినాడ జిల్లా చిత్రాలలో జరుగు జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు ప్రతి జన సైనికుడు, జనసేన వీర మహిళలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం నుండి ప్రతి జన సైనికులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మురళి జనసేన వార్డు మెంబర్ రాజేష్ నాయకులు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య,పసుపులేటి వెంకటసుబ్బయ్య,తిప్పన సురేష్ తుపాకుల భద్ర,కొక్కు రవి,పాండు మహేష్ రమేష్, రామగోవిందు, రామకృష్ణ,మౌళి రవి జనసేన అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ
### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

ఈ నెల 14 వ తేదీ పిఠాపురంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో ఛలో పీఠాపురం అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కడప, అన్నమయ్య జిల్లాల జనసైనికులు భారీగా తరలివాలని కోరారు. పిఠాపురం వచ్చేవారు తమను సెల్ ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు. పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని దాసరి రవిశంకర్ కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ యువ నాయకులు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తిందాం ఆరోగ్యంగా ఉందాం
### కృషి రత్న డాక్టర్ ఖాదర్ వలీ

ప్రజాభూమి పులివెందుల టౌన్



చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తిందాం ఆరోగ్యంగా ఉందామని కృషి రత్న , పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఖాదరవల్లి అన్నారు. బుధవారం పట్టణంలోని రాణి తోపులో ఉన్న ఈట్ స్ట్రీట్ లో సిరి సంజీవిని ది మిలెట్స్ కేఫ్ లో చిరుధాన్యాలతో చేసిన అల్పాఆహారాన్ని ఆయన ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరి సంజీవినితో చేసిన ఆహారాన్ని తింటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. బీపీ షుగర్ లాంటి సమస్యలు దరిచేరమన్నారు. రోజు ఒక కప్పు చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తినడం వలన వ్యాధులు దరిచేరవన్నారు.

## కష్టాలలో వున్న పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:

కష్టాల్లో ఉన్న పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూబుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఒంటిమిట్ట లో పసుపు రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో పసుపు పంట పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఎకరాకు దాదాపు రు 2 లక్షల ఖర్చు అయింది. దిగుబడి ఎకరాకు దాదాపు 20 క్వింటాళ్ల వచ్చింది. క్వింటాల్ ధర 7 వేల రూపాయలు వుంది.దీనివలన ఎకరాకు రూ 50 వేలు రైతు నష్టపోతున్నాడు.గత సంవత్సరం క్వింటాలుకు రు 15 వేలు వచ్చింది.



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాలు రు 12 వేలు చొప్పున కొని రైతులను ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.అంతకుముందు తులసి రెడ్డి శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం కళ్యాణ మండపం లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీరామ నవమి సందర్భంగా జరిగే కళ్యాణ ఉత్సవం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని టిటిడి చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.అనంతరం దేవాలయం లో శ్రీ సీతా రామ లక్ష్మణులను తులసి రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్ మనోహర్ బాబు, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,సురేంద్ర, శ్రీనివాసులు,అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న, అయిచర్ రమణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డిలు

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14సంవత్సరాలు పూర్తి చేసుకుని 15 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని భాకరాపురం లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ క్యాంపు కార్యాలయంలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్త లకు పంపిణీ చేశారు.అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి జై జగన్, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మొదలుపెట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంద న్నారు. ఒక దమ్మున్న నాయకుడు స్థాపించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.2024 లో జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం దుష్ప్రచారాలు చేసి, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలోనే ఎక్కడ చూసినా జగనే మా నాయకుడు జగనే మా ముఖ్యమంత్రి అని నినాదా లు చేస్తున్నారని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్ని కలు వచ్చినా ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్సిపి విజయదుంధుబి మోగిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్న అది ఒక జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అది నెరవేర్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం వైకాపా నాయకులు యువత పోరు కార్యక్రమంలో భాగంగా వైకాపా నాయకులు కార్యకర్తలు వాహనాలలో కడపకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, అంబకపల్లె బాబు రెడ్డి, తా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నూరుల్లా, కొమెర హరినాథ్, చంద్రమౌళి, సంపత్, శ్రీరాములు, రాజేష్ యువసేన, కౌన్సిల ర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలీనంతో విద్యకు విఘాతమే!-ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



జివో నెం.117 రద్దు సవరణల పేరుతో ప్రభుత్వ విద్యపై ప్రభుత్వం చేస్తున్న ప్రయోగాలు ప్రాథమిక విద్యకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు..

బుధవారం ఇ.రామాపురం జడ్పీహెచ్ఎస్ నందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రమణారెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వం 117జివో పేరుతో ఒక కి.మీ పరిధిలో చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియను రద్దు చేసి, ఆయా తరగతులను వెనుకకు పంపించాలని ఉపాధ్యాయులు, సంఘాలు డిమాండ్ చేస్తుంటే, ప్రస్తుత ప్రభుత్వం పేరుకు మాత్రం ఐదు రకాల పాఠశాలలు అని చెబుతూ, కేవలం మూడు రకాల స్కూళ్లు మాత్రమే ఉండేలా కార్యాచరణ ప్రారంభించడాన్ని ఖండిస్తున్నామన్నారు. 7 కి.మీ దూరంలోని పాఠశాలల యందలి 3,4,5 తరగతులన్నింటినీ విలీనం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు సంఘాలతో చర్చలు జరిపే సందర్భంలో చెప్పే వాటికి భిన్నంగా కసరత్తు ప్రారంభించడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఒక కి.మీ దూరం వెళ్లలేక చాలా మంది పిల్లలు బడిమానేయడం లేదా ప్రైవేట్ స్కూళ్ల బాట పడితే,ఇక 7కి.మీ దూరం వెళతారనుకోవడం ఏమిటో అర్థం కావడంలేదన్నారు. ప్రతి పంచాయితీలో ఒక ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, మౌళిక వసతులు కల్పించాలే తప్ప పక్క గ్రామాల లోని స్కూళ్లలో 3,4,5 తరగతులను లేకుండా చేస్తామనడం సమంజసంగా లేదన్నారు.దీని వలన ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగి విద్యాప్రమాణాలు పడిపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి కి.మీ కు 5 తరగతులు ఉన్న ప్రాథమిక పాఠశాల ఉండాలన్న నిబంధనలు తుంగలో తొక్కడం తగదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రభుత్వ పాఠశాలలను అథఃపాతాళానికి నెట్టివేసేలా ఉన్న ఈ ప్రతిపాదనలను విరమించుకుని, ప్రతి పాఠశాలలో ఐదు తరగ తులు ఉండేలా చేసి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.లేని పక్షంలో ఈ విలీన ప్రక్రియపై రాష్ట్రస్థాయిలో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపుప్రధాన కార్యదర్శి ఎస్వీ.సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్,కె.బాల చెన్నయ్య, సీనియర్ నాయకులు కె.శ్రీనివాసులు, జిల్లా కమిటీ కన్వీనర్లు కె.వి.సత్యనారా యణ, ఎన్.శివారెడ్డి, జిల్లాకౌన్సిలర్లు వినోద్ కుమార్, టి.వెంకటసుబ్బయ్య, మండలకార్యవర్గసభ్యులు నాగిరెడ్డి, విన్సెంట్ రాజు, గురుప్రసాద్, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, మునెయ్య, మస్తాన్ తదితులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాధులు దున్నిన వీఆర్వో,తహశీల్దార్, పోలీసులకు పిర్యాదు

### పరిశీలించిన పోలీసులు, ఆర్ఐ లు

ప్రజాభూమి పోరుమామిళ్ల :





ఆగ్రామ స్మశానానికే అధిపతి కావా లకున్నాడెమో ఆ వీఆర్వో. అనుకున్నదే తడవుగా రెవెన్యూ రికార్డులలో శ్మశానం పేరు తొలగించి తనతల్లి రమణమ్మ పేరుతో ఆన్ లైన్ నందు ఎక్కించి చనిపోయిన వారిని భూస్థాపితం చేసుకోనీయకుండా అడ్డుపడి, ఏకం గా శ్మశానం లోని సమాధులు నామ రూపాలు లేకుండా త్రవేస్తున్నారు. కడపజిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూపొలం సర్వే నెంబర్ లో 443 లో1.80ఎకర ముల భూమిని నరసింగుపల్లి హరిజనవాడకు చెందిన సుమారు 70 కుటుంబాలకు చెందిన దళితులకు 1981 సంవత్సరంలో స్మశానంగా ఇచ్చారు. అప్పటి నుండి చనిపోయిన మా పెద్దలను, తల్లిదండ్రులు, బంధువులను భూస్థాపితం చేసుకొని వారి జ్ఞాపకార్థము సమాధులు నిర్మించుకొని వారి సంవత్సరీకరణ కార్యక్రమాలు చేస్తుండేవారమని ఆగ్రామానికి చెందిన రవికుమార్, జానయ్య, భాస్కర్, మార్క్ తదిత రులు వాపోతున్నారు.1981 నుండి ఇప్పటి వరకు దాదాపు 30 మంది ని భూస్థాపితం చేయడం జరిగింద న్నారు. సమాధులు కూడా నిర్మించు కుని వారి జ్ఞాపకార్థం సంవత్సికరణ చేసుకుంటున్నామన్నారు.అయితే మాగ్రామానికి చెందిన వీఆర్వో జక్కుల గురయ్య అలియాస్ బాలకృష్ణ మరియు చిరంజీవి అనే పేర్లు కలిగిన వ్యక్తీ రెవెన్యూ ఉద్యోగాన్ని అడ్డు పెట్టుకుని గ్రామానికి సంబందించిన స్మశానం ను ఆక్రమించి తన తల్లి రమణమ్మ పేరుతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్ లైన్ చేసుకున్నారన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోయిన వారిని భూస్థాపితం చేయనీయకుండా బాలకృష్ణ వారి తల్లిదండ్రులు, తమ్ముడు, మరదళ్ళు గొడ్డళ్ళు, కత్తులు. మారణాయుధాలతో దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కలెక్టర్, ఎస్పీ, మైదుకూరు డిఎస్పీ, బద్వేలు ఆర్డీఓ, తహశీల్దార్ ఇలా ఎంత మంది అధికారులు ఉన్నా వారికి కట్టలకొద్ది అర్జీలు ఇచ్చిన అవి వారి చెత్తబుట్టలకే పరిమితము అవుతున్నాయి తప్ప మాకు న్యాయం ఎక్కడ జరగడం లేదన్నారు. గ్రామంలో ఎవరు చనిపోయిన కొట్టుకునే వరకు వెళ్ళితే తప్ప భూస్థాపితం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. శ్మశానం ఆక్రమించిన రెవెన్యూ ఉద్యోగిపై చర్యలు తీసికోవాలంటే ఎందుకు వెనకడుగు వేస్తున్నారో ఒక్కనికోసం ఊరంతా ఇబ్బందులు పెడతారా అని ప్రశ్నించారు. ఇందు లో పెద్ద ఎత్తున చేతులు మారినట్లు అనుమానంగా ఉందన్నారు. లేకుంటే ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. ఒక రెవెన్యూ ఉద్యోగిని ఇంత మంది నియంత్రణ చేయలేదంటే మరోరకంగా ఆలోచన చేయాల్సి వస్తుందన్నారు. మంగళవారం ఏకంగా తన బందువర్గంతో పారలు, గడ్డ పారలతో సమాధులు త్రవ్వి నామ రూపాలు లేకుండా చేశారు.వాటిపై కంపవేసి కాల్చారని వారు వాపోతు న్నారు.ఈమేరకు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశామని,పోలీసులు వచ్చిశ్మశానం పరిశీలించారన్నారు .ఇప్పటికైనా శ్మశానం హద్దులు చూపి తేల్చి న్యాయం చేయాలని వారు కోరారు. అధికారులు ఏమి చేస్తారో వేచిచూడా ల్సిందే.

## జ్యోతి క్షేత్రాన్ని సందర్శించిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి

### జ్యోతి క్షేత్ర సమస్య పరిష్కరిస్తాం:నారా లోకేష్ హామీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:





కాసినయన మండలంలోని జ్యోతి క్షేత్రాన్ని బుధవారం రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సందర్శించారు.. ఇటీవల ఫారెస్ట్ అధికారులకు కూల్చివేసిన వసతి భవనాలను ఆయన పరిశీలించారు.. అనంతరం జ్యోతి క్షేత్ర సమస్యల గురించి ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మంత్రి నారా లోకేష్ తో ఫోన్ లైన్ ద్వారా ఆలయ ప్రధాన అర్చకులు ధీరయ్య స్వామితో మాట్లాడించారు.. ఆయన తమను క్షమించాలని జరిగిన తప్పును సరిదిద్దడానికి తమ వంతు ప్రత్యేకంగా చొరవ తీసుకొని జ్యోతి క్షేత్ర సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ మధ్యకాలంలో జ్యోతి క్షేత్రానికి బస్సు నిలిపివేశారని తమ దృష్టికి వచ్చిందని వెంటనే ప్రత్యేకంగా ఆదేశాలు ఇస్తానన్నారు.. అనంతరం చౌదరి మీడియాతో మాట్లాడుతూ... జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విచ్చేశామని ఇక్కడ జరిగిన పరిణామాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తామన్నారు.. గత ప్రభుత్వంలో జ్యోతి క్షేత్రాన్ని ఒక్కసారి కూడా సందర్శించి ఆ సమస్య ఏంటి అని తెలుసుకోకుండా ఇదే అదునుగా చూసుకొని తప్పుడు ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకు తగదన్నారు.. దేవస్థానం పై దయచేసి రాజకీయాలు చేయకుండా ఉండాలని ఆయన అన్నారు.

ప్రజాభూమి



## వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జవహర్ నగర్ వైస్సార్సీపీ కార్యాలయంలో 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన మార్కాపురం వైసీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకూ తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు,. అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులందరికీ పార్టీఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంది,ప్రజల కోసం పనిచేస్తూనే ఉంది.అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధిని ,మార్కాపురం నియోజకవర్గవైసీపీసమన్వయకర్త అన్నా రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి మహా యజ్ఞ హెూమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చు

### అఖిలభారత విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ఏక్కలి రాఘవులు పిలుపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఓం నమశ్శివాయ ఓం నమో వెంకటేశాయ కొలుకుల గ్రామంలో మార్చి 16 తేదీన బ్రహ్మోత్సవాల సందర్భంగా హరిద్వార్ వారిచే 108 హెూమ కుండీ 432 జంటలతో జ్ఞాన గాయత్రి మహా యజ్ఞ హెూమము జరుపుటకు ఎక్కలి రాఘవులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించడం అయినది ఇందులో ప్రత్యేకత ఏంటి అంటే హరిద్వార్ లో శాంతి కుంజ్ అనే ఆశ్రమంలో 1926 వ సంవత్సరం నుండి ఈరోజు వరకు ఒక అఖండ జ్యోతి మరియు2400 పుణ్యక్షేత్రంల నుండి మట్టి నీరు సేకరించి ఆ మట్టి నీరుతో ఒక కలశం తయారుచేసి ఆ అఖండ జ్యోతి కి ఈ కలశం కి 100 సంవత్సరముల నుండి అక్కడ ఉన్నటువంటి ఋషులు మునులచే పూజలు చేయించు వారి తపశక్తిని అందులోకి నింపటం జరిగినది అటువంటి కలశము 16 తేదీ ఆదివారము కొలుకుల వచ్చుచున్నది కావున అందరూ ఆ కలశమును స్పర్శ దర్శనం చేసుకొనవచ్చును కావున ఈ హెూమయజ్ఞంలో పాల్గొన దలచిన భార్యాభర్తలు ఈ ఫోన్ నెంబర్ కు 8500870077 గ్రంధి రమణారావు 9492320277 ఎక్కలి వెంకట సుబ్బారావు టీచర్ కి పై రెండు ఫోన్ నెంబర్లలో ఎవరికైనా ఫోన్ చేసి మీ పేరు మీ ఫోన్ నెంబరు నమోదు చేసుకోగలరు పూజలో పాల్గొనువారు పురుషులు వైట్ పంచ, టవలు స్త్రీలు పసుపు చీర లేకపోతే ఎర్ర చీర ఈ రెండు కలర్స్ ఏదైనా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చును హరిహర సేవా సమితి మరియుబాలాజీ సేవా సమితి కొలుకుల గ్రామము ప్రజలు తెలియజేశారు

## వైసిపి ఆవిర్భావదినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల బస్టాండ్ సెంటర్ లో వైసిపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల వైసిపీ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్నా ఇందిరా వైసిపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లోవైసిపీ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి,కోఫ్షన్ అక్బర్ వలి,మండల నాయకులు తాతిరెడ్డి మల్లారెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి,దేవిరెడ్డి రమేష్ రెడ్డి, దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పల్లెపోగు ఎబినేజర్,కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రకాశిస్తున్న ఫార్మసీ

ప్రజాభూమి, రామచంద్రపురం



రాబోయే రోజులు ఫార్మా రంగానికి స్వర్ణయుగంగా పేర్కొనవచ్చువని మెయిన్ స్ప్రింగ్స్ వ్యవస్థాపకుడు కరిసెట్టి బసప్ప అన్నారు. బుధవారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాణశాలలో క్లినికల్ రీసెర్చ్, హెచ్ ఓ ఆర్ ఓ,సిఆర్ఓ రంగాలలో స్కోప్ & ఉద్యోగ అవకాశాల" పై కెరియర్ గైడెన్స్ సెషన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరిసెట్టి బసప్ప మాట్లాడుతూ మనిషి మనుగడ ఉన్నంత కాలం, అనారోగ్యాలు వెన్నాడుతున్నంత కాలం ఫార?సీ రంగానికి మాంద్యం ఉండదని, ఫార్మసీ విద్యకు అపార అవకాశాలు ఉన్నాయని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం. సిరంజన్ బాబు మాట్లాడుతూ మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉన్నవారు ఫారా మార్కెటింగ్, ఫార్మాకో విజిలెన్స్, క్లినికల్ డేటా ప్రాసెసింగ్లలో చాలా ఉద్యోగాలు ఫార్మసీ చదివినవారికి ఉన్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, విద్యార్థిని పొద్యార్థులు, బోధన సిబ్బంది. పాల్గొన్నారు.

## పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మిరప పంటను పరిశీలించిన ఏ.ఓ దేవి రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని మాల్య వంతునిపాడు, కోలభీమునిపాడు గ్రామాలయందు పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.మాల్యవంతునిపాడు, కోలాభీమునిపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందనితెలిపారు.కార్యక్రమంలోమాల్యవంతునిపాడు, కోలభీమునిపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది నాగవేణి, సంధ్యా, మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తాం

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో పాపాగ్నినది నుంచి ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు జరిపారన్నారు. దీంతో నీటి శాతం తగ్గి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. అలాగే అన్యాక్రాంతమైన కొన్ని నీటి బోర్లను పునరుద్ధరించి, త్వరలోనే సమస్య పరిష్కారానికి సుగమం చేస్తామన్నారు. సాంకేతిక కారణాలతో సస్పెండ్ అయిన పంచాయతీ ఇఓ .. ఆ స్థానంలో ఇంఛార్జి ఇఓను నియామకం చేసి, పారిశుధ్యం ఇతరత్రా సమస్యలపై కూడా దృష్టి సారిస్తామన్నారు. అంతేకాకుండా పంచాయతీ అభివృద్ధి కోసం పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బీటెక్ రవి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేంపల్లె పంచాయతీని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, శేషారెడ్డి, తెలంగాణవలి, అల్లాబకష్, బాలకృష్ణారెడ్డి, జబిబుల్లా, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, నాగభూషణం, యాసిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు..వైఎస్ఆర్ సీపీ జోరు..!-పార్టీ శ్రేణులతో హెూరెత్తిన తిరుపతి కలెక్టర్‌కార్యాలయం

-కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందించిన నేతలు

-ఇచ్చిన హామీలు అమలు చేయాలని భూమన డిమాండ్..

ప్రజాభూమి, చంద్రగిరి:





ఫీజు రీయంబర్స్ మెంట్, నిరుద్యోగ బృతిని వెంటనే విడుదల చేయాలని, మెడికల్ కాలేజీల ప్రయివేటీ కరణ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యువత పోరు విజయవంతమైంది. యువత పోరుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు పార్టీ క్యాడర్ పెద్ద ఎత్తున తరలివచ్చారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై నిరసనలతో హెూరెత్తించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందల సంఖ్యలో పోలీసులు వలయంగా చుట్టుముట్టగా పోలీసు వలయాన్ని దాటుకుని విద్యార్థులు గేటు వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో తమకు పరీక్షలు రాయడానికి అవకాశం లేకుండా కాలేజీల యాజమాన్యం హాల్ టిక్కెట్టులు ఇవ్వడం లేదని బాధిత విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ అధ్యక్షులు డాక్టర్ శిరీషా, తిరుపతి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మేకతోటి రాజేష్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత, విద్యార్థి సంఘం నేతలు, బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలివచ్చారు. బుధవారం ఉదయం 8గంటల నుంచే పోలీసులు ఆ పరిసర ప్రాంతాలను చుట్టుముట్టి ఎక్కడికక్కడ నిర్బంధం చేసినప్పటికీ ఊహించని స్థాయిలో పార్టీ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో పోరాటాలతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనికి వెళ్లి యువత పోరు ఎందుకు చేయాల్సి వచ్చిందని, ప్రభుత్వం చేయవలసిన పనులు ఏమిటన్న విషయాలను విసదీకరించి రాసిన లేఖను కలెక్టర్ వెంకటేశ్వర్ కు అందించారు.

న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటాం

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి, అధికారం కోసం అడ్డమైన అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక పేద ప్రజలను మోసం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు.. ప్రభుత్వం నుంచి పేదలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటాం..బాధితుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇందులో ఎటువంటి అనుమానాలు వద్దు. ప్రజలకు మేలు కలిగించడానికి ఎంతవరకైనా పోరాడుతామని చెబుతున్నాం. అంటూ జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మీడియాకు వివరించారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులను కూటమి ప్రభుత్వం దూరం చేస్తోందని, ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. చివరగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు, అబద్ధాలతో యువత అన్యాయమై పోయిందన్నారు. ఆర్థికంగా పడరాని పాట్లు పడుతూ ఉన్నత విద్యను పూర్తి చేయలేక, ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల కక్షపూరిత విధానాన్ని వదిలిపెట్టి వారిని ఆదుకునేలా నిధులు విడుదల చేయాలన్నారు. ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను బెదిరించి పబ్బం గడుపుకోవాలనుకుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు.




## అదుపుతప్పి అరటికాయల లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఢిల్లీ అరటికాయల లారీ బోల్తా పడింది. లారీలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నల్లగొండ వారి పల్లె నుంచి అరటికాయల లోడుతో పులివెందుల వైపు అతివేగంతో వస్తున్న ఏపీ 21 టిఎఫ్ 3355 లారీ అదుపు తప్పడంతో బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కూలీలు ఎవరు లేకపోవ దంతో పెను ప్రమాదం తప్పింది డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. అతివేగం ప్రమాదకరం అని పోలీసు అధికారులు చెబుతున్నప్పటికీ డ్రైవర్ల తీరు మారకపోవడం శోచనీయం.

## వ్యక్తిగత, విద్యా సామర్థ్యం పెంచుకోవాలి

### - యోగివేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.కె.లలిత



ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థులు తమ వ్యక్తిగత, విద్యా పరమైన సామర్థ్యాన్ని పెంచుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.లలిత పేర్కొన్నారు. బుధవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో పలు అంశాలపై సైకలాజికల్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, సాధించే దిశగా కృషి చేయాలన్నారు. శారీరక, మానసిక దృఢత్వం కోసం బలమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం చేసుకోవాలని, తార్కిక ఆలోచనతో ఒక పద్ధతి ప్రక్రియ ద్వారా చదవాలన్నారు. స్వియ క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపోదించు కోవాలన్నారు. యోగ సాధన, తదితర వ్యాయామ ప్రక్రియ వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, వెంకటేష్, శరవణ్, దీపిక తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




## వెంకటరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే జంకె

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లుపాడు టౌన్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భవనం రామచంద్రారెడ్డి తండ్రి పెద్ద వెంకటరెడ్డి ఇటీవల కాలంలో మృతి చెందాగా.ఈరోజు దశ దిన కర్మ కగా పెద్ద వెంకటరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జంకె వెంకటరెడ్డి మాజిశాసనసభ్యులు



## చంద్రగిరిలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ15 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..!

### పార్టీజెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..

ప్రజా భూమి,చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో వైయస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిజెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈవేడుకలకు పెద్దఎత్తునాయకులు కార్యకర్తలుతరలివచ్చారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిమాట్లాడుతూఉధ్యమాలతో పుట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర మర్చిపోలేని విజయాలు సాధించిందన్నారు. పేదలసంక్షేమం కార్యకర్తల క్షేమమే లక్ష్యంగా వైఎస్ ఆర్‌కాంగ్రెస్‌పార్టీపుట్టిందన్నారు. జగనన్న నాయ కత్వంలో పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రక ఘట్టంగా చెప్పవచ్చు.దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలిపారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకమైనా ఒంటరిగా బరిలో దిగి 40శాతంఓటుబ్యాంకు సంపాదించుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, పోరాటాలతో రాటుతేలిన జగనన్న నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టం అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ త్వరలో మళ్లీ అధికారం లోకి వస్తుంది అని పేద ప్రజలకు బాసటగా నిలుస్తుందని కోట్ల మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి మనం నిరంతరం పోరాటం చేయాలనిపార్టీ ఆవిర్భావ దినోత్సవం లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, బుల్లెట్ చంద్ర మౌళిరెడ్డి, యా రాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కొత్త పాటి హరిప్రసాద్ రెడ్డి ,అగరాల దేవా రెడ్డి, మాధవరెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, ఒంటి శివశంకర్ రెడ్డి,మురగయ్య, ఏ.రాజశేఖర్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి,సూరి,సిద్ధిక్ భాష పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677